నల్లగొండ
వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 13, మే 2023 16 పేజీలు








# యాదాద్రీశుని సేవలో కేంద్ర మంత్రి అశ్వినికుమార్‌చౌబే



2లో...

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని శుక్రవారం కేంద్ర ఫారెస్టు అండ్ క్లైమెట్, ఫుడ్ అండ్ సివిల్‌సప్లై శాఖ మంత్రివర్యులు అశ్వినికుమార్‌చౌబే దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు, అర్చకులు దేవస్థాన మర్యాదలతో పూర్ణకుంభంతో



అంగన్‌వాడీ కేంద్రాల ఆధునికీకరణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు

పక్కా భవనం ఉంటేనే పథకానికి ఎంపిక

## సౌకర్యాల మెరుగుకు..

# సౌక్ష్యం పథకం

నడిగూడెం, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం చిన్నారుల సంక్షేమానికై అంగన్‌వాడీ కేంద్రాల్లో సౌకర్యాల కల్పనకు సాక్ష్యం పథకం ప్రవేశపెట్టి అమలుకు శ్రీకారం చుట్టింది. కేంద్రాలను అధునికీకరించడంతో పాటు పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించడమే ఈ పథక ప్రధాన లక్ష్యం. చాలా చోట్ల అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు, సరిపడా స్థలం లేక ప్రభుత్వ పాఠశాలల భవనాల్లో ఆవరణల్లో నిర్వహిస్తున్నారు. కేంద్రాలకు సరఫరా చేసే మెటీరియల్‌కు భద్రత లేకుండా పోయింది. పౌష్టికాహారానికి సంబంధించిన సామాగ్రిని భద్రపర్చ డానికి కేంద్రాల నిర్వాహ కులకు ఇబ్బందిగా మారింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 4203 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే కేంద్రాలను పూర్తి స్థాయిలో ఆధునికీకరించి సౌకర్యాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దశల వారీగా సాక్ష్యం పథకం అమలు చేయనున్నారు.

2 లో..





## యాదాద్రిలో..

# అపరిశుభ్రత

**-కొట్టొచ్చినట్లు కనిపిస్తున్న అధికారుల పర్యవేక్షణ లోపం**

**-భక్తులకు ఇబ్బందులు కలిగిస్తున్న పందుల స్వైర విహారం**

2లో...

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : యాదాద్రి కొండ వెనుక రింగ్ రోడ్డు వద్ద చుట్టూ పచ్చని కొండలు, దారి పొడువునా రకరకాల పచ్చని చెట్లు, పూల చెట్లు, రోడ్డు పక్క పాదచారుల దారి పక్కనే ఏర్పాటు చేసిన గ్రీన్ ల్యాండ్ స్కేప్, యాదాద్రి కొండపై నుండి వినిపించే వేదమంత్రాలు వింటూ కాసేపు ఆ ల్యాండ్ స్కేప్‌లో కూర్చోని సేద తీరాల నిపిస్తుంది భక్తులకు. బస్సుల కోసం వేచి చూసేటప్పుడు లేదా తమ తిరుగు ప్రయాణమప్పుడు కాసేపు సేద తీరి వెళుతున్నారు. కానీ అక్కడ కనిపించే దృశ్యాలు అధికారుల లోపభూయిష్టమైన నిర్వహణకు, నిర్లక్ష్యానికి నిదర్శనాలుగా కనిపిస్తున్నాయి.






## కాంగ్రెస్, బీజేపీలపై

# బెట్టింగుల జోరు

**-నేడు కర్ణాటక ఎన్నికల ఫలితాలు**

**-టెన్షన్‌గా ఎదురు చూస్తున్నా కాంగ్రెస్, బిజెపి పార్టీలు**

**-ఆసక్తిగా బిఆర్ఎస్ నేతలు**



2లో...

భువనగిరి ప్రభాతవార్త: ఎంతో ఉత్కంఠంగా జరిగిన కర్ణాటక ఎన్నికల ఫలితాలు నేడు వేలు బడనున్న నేపథ్యంలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎంతో ఉత్కంఠంగా ఎదురు చూస్తుండగా బీఆర్ఎస్ నాయకులు మాత్రం



2లో...

## పెండింగ్‌లో ఉన్న కల్వర్టులు, బ్రిడ్జి పనులు పూర్తి చేయాలి

భువనగిరి ప్రభాతవార్త: జిల్లాలో గత వారం రోజులు కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న కల్వర్టులు, బ్రిడ్జి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ పమేలా సత్పత్తి కోరారు. రోడ్ల భవనాల శాఖ, పంచాయతీ రాజ్, డబ్ల్యూఎస్ అధికారులతో శుక్రవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో అకాల



2లో...

## మన ఊరు మన బడి, మన బస్తీ పనులు వేగవంతం చేయాలి

**: జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి**

# సౌకర్యాల మెరుగుకు సాక్ష్యం పథకం

(మొదటి పేజీ తరువాయి..)

దేశంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు, గర్భి ణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో భారత ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల వ్యవస్థను ప్రవే శపెట్టింది. చిన్నారుల సం రక్షణకు గర్భిణీలకు పోషకాహారం అందించేందుకు అంగన్ వాడీ కేంద్రాలు క్షేత్ర స్థాయిలో నిరంతరం కృషి చేస్తున్నాయి.1975 నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ స్కీం(ఐసిడిఎస్) ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ జరుగుతుంది. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే అనేక చర్యలు తీసుకుంటు న్నాయి. అంగన్‌వాడీల బలోపేతానికి కృషి చేస్తున్నాయి. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ అధికారులు అంగన్‌వాడీ కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు ప్రాజెక్టు పరిధిలో అమలు చేస్తున్న పథకాలపై అవగాహన సైతం కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం చిన్నారుల సంక్షేమానికై అంగన్‌వాడీ కేంద్రాల్లో సౌకర్యాల కల్పనకు సాక్ష్యం పథకం ప్రవేశపెట్టి అమలుకు శ్రీకారం చుట్టింది. కేంద్రాలను అధునికీకరించడంతో పాటు పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించడమే ఈ పథక ప్రధాన లక్ష్యం. చాలా చోట్ల అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు, సరిపడా స్థలం లేక ప్రభుత్వ పాఠశాలల భవనాల్లో ఆవరణల్లో నిర్వహిస్తున్నారు. కేంద్రాలకు సరఫరా చేసే మెటీరియల్‌కు భద్రత లేకుండా పోయింది. పౌష్టికాహారానికి సంబంధించిన సామాగ్రిని భద్రపర్చడానికి కేంద్రాల నిర్వాహకులకు ఇబ్బందిగా మారింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 4203 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే కేంద్రాలను పూర్తి స్థాయిలో ఆధునీకీకరించి సౌకర్యాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దశల వారీగా సాక్ష్యం పథకం అమలు చేయనునా న్నరు. దీంతో ఐసిడిఎస్ అధికారులు కేంద్రాలను ఎంపిక చేసి ప్రతిపాదనలు పంపేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని




ఆయా అంగన్‌వాడీ కేంద్రాల పరిస్థితిని పరిశీలించి సౌకర్యాలు ఉన్నా, లేని కేంద్రాలను గుర్తించి పథక నిబంధనలకు అనుగుణంగా ప్రతిపాదనలు పంపేందుకు చర్యలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో కేంద్రాల ఎంపిక పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. అంగన్‌వాడీ కేంద్రానికి స్వంత భవనంతో పాటు ఖాళీ స్థలం కూడా ఉండాలి. లేని పక్షంలో సదరు అంగన్‌వాడీ కేంద్రం ఈ పథకానికి ఎంపికయ్యే అవకాశం ఉండదు. ఈ పథకం కింద ఎంపికైన అంగన్‌వాడీ కేంద్రాల్లో పెరటి తోటల పెంపకం, ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని జారీ చేసిన నిబంధనల్లో పేర్కొన్నారు. ప్రహారీ గోడ నిర్మాణానికి స్థలం తప్పనిసరిగా ఉండాలి. ఇదిలా ఉండగా పథకం కింద ఎంపికైన కేంద్రాల్లో చిన్నారులు ఆహ్లాదకర వాతావరణంలో విద్యనభ్యసించేలా సౌకర్యాలు కల్పిస్తారని సంబంధిత అధికారులు అంటున్నారు. డిజిటల్ తర గతులు కూడా నిర్వహించనున్నారు. విద్యుత్ సౌకర్యం తప్పనిసరిగా ఉండాలి. ఆధునిక వంటశాలలు నిరి ్మంచాలి. సౌర విద్యుత్, తాగు నీటి సౌకర్యం, కల్పించాలి. గోడలపై బొమ్మలను పెయింటింగ్ చేసి చిన్నారులకు అవగాహన కల్పించాలి. లెర్నింగ్ కార్నర్ పేరుతో మూడు రంగుల బోర్డులను ఏర్పాటు చేసి చిన్నారులకు అవగాహన కలిగించేలా చర్యలు తీసుకోవాలి. ఎంపికైన కేంద్రాల్లో పైన పేర్కొన్న సౌకర్యాలు కల్పించే అవకాశం ఉంటుంది. ఎక్కువ శాతం అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు లేకపోవడంతో వచ్చే సౌకర్యాలు, ఆధునికీకరణకు నోచుకునే అవకాశం లేకుండా పోతుంది. ఏది ఏమైనప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో సాక్ష్యం పథకం ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలకు మహర్ధశ కలగనుంది. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు ఎంతో మేలు జరగనుంది.

# యాదాద్రిలో అపరిశుభ్రత

(మొదటి పేజీ తరువాయి..)

ముఖ్యంగా రాజాపేట సర్కిల్, పార్కింగ్ ఏరియా దగ్గర కొత్త బస్టాండ్ ముందు భాగంలో లక్ష్మీ పుష్కరిణి చుట్టూరా అపరిశుభ్రత కనిపిస్తుంది. గుంపులు గుంపులుగా పందుల స్వైరవిహారం కనిపిస్తుంది. భక్తులు స్నానమాచరించి బట్టలు ఆరేసుకుంటే వాటి పక్క నుంచే విహరిస్తూ కనిపిస్తున్నాయి. దాదాపు అన్ని గ్రీన్ ల్యాండ్ స్కేప్‌లలో పందుల విహారం ఉంది. దానికి సాక్షిగా అవి వదిలిన విసర్జనలతో గ్రీన్ ల్యాండ్ స్కేప్లు అపరిశుభ్రంగా కంపుగా మారిపోయాయి. గతంలో పలుమార్లు పందుల సమస్య అధికారుల దృష్టిలో ఉన్న ఇంతవరకు ఏ చర్యలు లేనట్టు కనిపిస్తుంది. సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి తమ మొట్టమొదట పర్యటన రోజే కొండపైన పందుల విహారం చూసి దేవస్థానం పరిధిలో ఎక్కడ పందులు కనిపించకుండా చర్య తీసుకోమన్నా ఇంతవరకు అధికారులెవరూ దానిని సీరియస్‌గా తీసుకున్నట్లు లేదు.

చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్‌లకు పంపించాలని కానీ ఈ ప్రాంతంలో ఎక్కడి చెత్తను అక్కడే కాల్చివేస్తున్నట్టు కనిపిస్తుంది. రోడ్డుపై చాలా చోట్ల చెత్తను కాల్చి వేశారు. కాలిపోగా మిగిలిన చెత్త, బూడిదలతో ఆయా ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. చెత్త నిర్వహణపై ప్రణాళిక లోపం కనిపిస్తుంది. రింగ్ రోడ్డుపై ఎక్కడ కూడా చెత్త కుండీలు కనిపించవు. ప్రస్తుతం పైన చెప్పిన పార్కింగ్ ఏరియా, బస్టాండ్, పుష్కరిణి ఏరియాలో రోడ్డులోని ల్యాండ్ స్కేపింగ్ ప్రాంతాలో ఎక్కడ చెత్త కుండీలు



లేవు. వచ్చిన భక్తులకు ప్రయాణికులు వేరే ప్రత్నామ్యాయం లేక చెత్తను అక్కడే వదిలి వెళుతున్నారు. ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి యాదాద్రిని ఒక అద్భుతంగా, సుందర ప్రదేశంగా, రాష్ట్ర ఆధ్యాత్మిక రాజధానిగా ప్రపంచానికి చూపే ప్రయత్నం చేస్తుంది. కానీ ఇక్కడి అధికారుల నిర్వహణ లోపంతో ఇక్కడికి వచ్చి చూసే భక్తులకు విస్తుపోయే దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు మేల్కొని నిర్ధిష్ట ప్రణాళికా ప్రకారం చెత్త నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత నిర్వహన చేయకపోతే తొందరలోనే ఇవన్నీ మురికి కూపాలుగా మారిపోతాయని, భక్తులు, స్థానికులు ఆవేదన చెందుతున్నారు. వెంటనే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కాంగ్రెస్, బీజేపీలపై బెట్టింగుల జోరు

(మొదటి పేజీ తరువాయి..)

ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కర్ణాటక అధికార పీఠం దక్కించుకోవడానికి కాంగ్రెస్, బీజేపీ పార్టీలు హోరా హోరీగా తలపడ్డాయి. ఆరెండు పార్టీల మధ్యనే అధికారం దోబూచులాడుతుందని ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ అధికారం చేజిక్కించు కుంటుందని మెజార్టీ సర్వేలు తేల్చి చెప్పాయి. ఏ పార్టీకి మెజార్టీ సీట్లు రావు హంగేర్పడుతుందని కొన్ని సర్వేలు ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని లేదు. బీజేపీ వస్తుందని లేదు అంగ్ ఏర్పడుతుందని అన్ని పార్టీలలో లక్షల రూపాలయ బెట్టింగులు జరుగుతున్నాయి. ఇది ఇలా ఉండగా టిఆర్ఎస్ నాయకులు మాత్రం కర్ణాటకలో ఏర్పడే పార్టీతో ఫైట్ చేయాల్సి ఉంటుంది అని భావిస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు కూడా త్వరలో జరగనున్న నేపథ్యంలో కర్ణాటక ఎన్నికల ఫలితాలతో కేసీఆర్ ఎన్నికల రూట్ మ్యాప్ కూడా మారనుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణలో ఏ పార్టీతో పొత్తుకుదురుచుకోవాలని అనేది కర్ణాటక ఫలితాలు తేల్చుతాయని బిఆర్ఎస్ నాయకులు అంటున్నారు. కర్ణాటకలో అధికారం చేపట్టిన ఏ పార్టీ అయినా తెలంగాణలో ఉత్సాహంగా ఎన్నికల్లో పోటీచేసి అధికారం కోసం మరింత ఫోకస్ పెట్టనున్నాయి. కర్ణాటకలో బీజేపీ అధికారంలోకి వచ్చిన ప్రతిపక్షంలో ఉన్న ఆ పార్టీని తెలంగాణలో ఎలా ఎదుర్కోవడంలో తమ బాస్ కేసీఆర్ నిర్ణయం తీసుకుంటారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు. కర్ణాటకలో ఏ పార్టీకి పూర్తి మెజార్టీ రాదు హంగ్ ఏర్పడుతుందని, జెడిఎస్ మద్దతు లేకుండా ఏ పార్టీ అధికారంలోకి రాదని బిఆర్ఎస్ నాయకులు భావిస్తున్నారు. ఎవరి మద్దతు లేకుండా కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో అధికారంలోకి వచ్చినట్లయితే అదే దూకుడుతో తెలంగాణలో కాంగ్రెస్ అధికారాన్ని చేదికించుకోవడానికి అన్ని రకాల ఎత్తుగడలు వేసి ప్రభుత్వంలోకి వస్తామని కాంగ్రెస్ నాయకులు దీమ వ్యక్తం చేస్తున్నారు. కర్ణాటక ఎన్నికల ఫలితాలు తెలంగాణ కాంగ్రెస్ బీజేపీ పార్టీల భవిష్యత్తు తేల్చనున్నాయని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# యాదాద్రీషుని సేవలో కేంద్ర మంత్రి అశ్వినికుమార్‌చౌబే

(మొదటి పేజీ తరువాయి..)

ఘనస్వాగతం పలికారు. అంతరాలయం విచ్చేసిన ఈయన దేవస్థాన పరిసరాలను పరిశీలించారు. అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం దేవస్థాన అధికారులు ఘనంగా సత్కరించి శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

# పెండింగ్‌లో ఉన్న కల్వర్టులు, బ్రిడ్జి పనులు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

వర్షాల కారణంగా ఎన్ని కల్వర్టులు బ్రిడ్జిలు దెబ్బ తిన్నాయి. పనులు ఎక్కడెక్కడ జరుగుతున్నాయి, ఏ దశలో ఉన్నాయని ఆరా తీశారు. దెబ్బతిన్న రోడ్లు కల్వర్టులు బ్రిడ్జిల కారణంగా ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వివిధ పత్రికలలో కథనాలు వస్తున్న నేపథ్యంలో పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పనుల విషయంలో జాప్యం జరగకూడదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు,ఆర్ అండ్ బి జిల్లా అధికారి శంకరయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మన బడి, మన బస్తీ పనులు వేగవంతం చేయాలి

**: జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి**

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :**

మన ఊరు మన బడి, మన బస్తీ మన బడి కార్యక్రమం కింద పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ఎంపిక చేసిన పాఠశాలల్లో పనులు వేగవంతం చేసి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మన ఊరు మన బడి, మన బస్తీ మన బడి కార్యక్రమం కింద ఎంపిక చేసిన పాఠశాలల్లో పెడింగ్ పనులపై పంచాయితీరాజ్, ఆర్‌అండ్‌బి, విద్య, మౌలిక వసతులు, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల, ఈఈలు, డిఈలు, ఏఈలు, ఏంఈఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా ఇంకా పనులు పెండింగ్ ఉన్న మోడల్ పాఠశాలల్లో పనులు త్వరగా పూర్తిచేసి వెంటనే ప్రారంభించాలని అన్నారు. ప్రతి మండలంలో రెండు పాఠశాలలు చొప్పున మోడల్ పాఠశాలలుగా ఎంపిక చేసిన పాఠశాలలో చిన్న చిన్న పనులు వుంటే త్వరగా పూర్తి చేసి ప్రారంభించాలని ఆదేశించారు. అదే విధంగా మోడల్ పాఠశాలలు కాకుండా మొదటి విడత ఎంపిక చేసిన పాఠశాలల పనులు కూడా జూన్‌లో పాఠశాలల పున:ప్రారంభం కావటానికి ముందే పనులు పూర్తి చేసి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. మండలాల వారిగా పెండింగ్ పనులపై సమీక్షించి పనులు పురోగతిపై జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు పురోగతిలో వేగం పెంచాలని ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. రూ. 30లక్షలు పై బడిన టెండర్ పిలవని పనులు తొందరగా టెండర్ ఖరారు చేసి పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు. వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు తమకు కేటాయించిన మండలాలకు చెందిన ఎంపిడిఓలు, ఎంఈఓలు, హెడ్‌మాస్టర్లు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటి చైర్మన్‌లు, సర్పంచులను సమన్వయం చేసుకొని పనులను వెంటనే పూర్తి చేయాలని ఆయన తెలిపారు. పనులు పూర్తయిన పాఠశాలలకు చిన్న చిన్న పెయింటింగ్ వర్కులు తొందరగా వేయించి ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆయన తెలిపారు. పనులు పూర్తి ఆయిన పాఠశాలల ప్రారంభానికి స్థానిక ఎమ్మెల్యే సమయం తీసుకొని ప్రారంభించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ కుష్బూ గుప్తా, డిఈఓ భిక్షపతి, పంచాయితీరాజ్ ఎస్.ఈ జిజెబిఎన్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# పాలకవర్గానికి నోటీసులు జారీ

## పిఏసిఎస్ పాలకవర్గం రద్దు చేస్తూ ఉత్తర్వులు

## పర్సన్ ఇంచార్జి నియామకం

నడిగూడెం, మే 12 (ప్రభాతవార్త)

మండలంలోని తెల్లబెల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ పాలకవర్గాన్ని రద్దు చేస్తూ జిల్లా సహకార సంఘ అధికారి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కొంత కాలంగా పలువురు డైరెక్టర్లు సహకార సంఘంలో చోటు చేసుకున్న అవకతవకలపై జిల్లా అధికారులకు ఫిర్యాధు చేశారు. దీర్ఘకాలిక రుణాలు మంజూరు అయినప్పటికీ కొందరు సభ్యులకు చెక్కులు ఇచ్చి మరి కొందరికి చెక్కులు ఇవ్వకుండా ఏకపక్షంగా వ్యవహరించారని డిసీవోకు ఫిర్యాధు చేశారు. అంతే కాకుండా ముగ్గురు డైరెక్టర్లు పిఏసిఎస్ కార్యాలయానికి తాళం కూడా వేశారు. ఈ పంచాయితీ సంబంధిత ఉన్నతాధికారులు, స్థానిక పోలీస్ స్టేషన్ వరకు వెళ్లింది. చర్చలు జరిపి మీదట తిరిగి కార్యాలయాన్ని తెరిచారు. ఈ నేపథ్యంలో పలు రకాల కారణంగా జిల్లా సహకార సంఘం అధికారులు పాలకవర్గాన్ని రద్దు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. మూడు నెలలకొకసారి పాలకవర్గ సమావేశం నిర్వహించాలి. సంవత్సరంలో నాలుగు పర్యాయాలు పాలకవర్గ సమావేశంతో పాటు ఒకసారి సర్వసభ్య సమావేశం నిర్వహించాలి. ఈ సమావేశాలను సహకార సంఘ నిబంధనల ప్రకారం జరపకుండా ఉల్లంఘించారనే ఆరోపణల నేపథ్యంలో పాలకవర్గాన్ని రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. తెల్లబెల్లి సహకార సంఘంలో 12 మంది డైరెక్టర్లు ఉన్నారు. ఒక డైరెక్టర్ మృతి చెందగా ప్రస్తుతం 11 మంది డైరెక్టర్లు ఉన్నారు. జిల్లా సహకార అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం సీఈవో ప్రభాకర్‌రావు, సిబ్బంది పాలకవర్గ సభ్యులకు రద్దు అయినట్లుగా నోటీసులు జారీ చేశారు. ప్రతి డైరెక్టర్ ఇంటికి వెళ్లి నోటీసులు ఇచ్చినట్లు సీఈవో ప్రభాకర్‌రావు తెలిపారు. దీ ంతో సమస్య సద్దుమణిగింది. కార్యాలయ పనులు స్తంభించకుండా ఉండేందుకు, రైతులు ఇబ్బందులు పడకుండా వారి సమస్యలు పరిష్కరించేందుకు గాను పర్సన్ ఇంచార్జిని కూడా నియమించారు. కోదాడ సహకార సంఘ అసిస్టెంట్ రిజిస్ట్రార్‌ను తెల్లబెల్లి పిఏసిఎస్ పర్సన్ ఇంచార్జిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు సీఈవో ప్రభాకర్‌రావు తెలిపారు.

## బిఆర్ఎస్ మాజీ గ్రామశాఖ అధ్యక్షుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

మునగాల, మే 12 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని సీతానగరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు నెమ్మది ఉపేందర్‌కు ఇటీవల కాలంలో యాక్సిడెంట్‌లో తీవ్ర గాయాలైన విషయాన్ని తెలుసుకున్న కోదాడ ఎమ్మెల్యే బొల్ల ం మల్లయ్యయాదవ్ శుక్రవారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా ఆదుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి అధ్యక్షుడు సుంకరి అజయ్‌కుమార్, బిఆర్ఎస్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఎలకా నరేందర్‌రెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి

కోదాడ రూరల్, మే 12 (ప్రభాతవాం)



జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని బిఎస్పీ కోదాడ నియోజకవర్గ ఇంచార్జి పిల్లుట్ల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న పంచాయితీ కార్యదర్శుల సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలుపుతూ మాట్లాడారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కెసిఆర్ పంచాయితీ కార్యదర్శులకు హామీలు ఇచ్చి అమలు చేయకుండా ప్రజాస్వామ్యయుతంగా సమ్మె చేస్తున్న పంచాయితీ కార్యదర్శులను సమ్మె విరమించి విధుల్లో చేరమని బెదిరించడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలన్నారు. పంచాయితీ కార్యదర్శుల ఆందోళనకు బహుజన సమాజ్ పార్టీ అండగా ఉంటుందన్నారు. అనంతరం పంచాయితీ కార్యదర్శులకు ఆర్థిక చేయూతగా కొంత నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గుంటి రఘునాధస్వామి ఆలయ రజతోత్సవ వేడుకలు

కోదాడ రూరల్, మే 12 (ప్రభాతవార్త)



అనంతగిరి రోడ్డులో గల శ్రీ గుంటి రఘునాధస్వామి, అభయాంజనేయస్వామి దేవాలయంలో ఈ నెల 14న రజతోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో తుమ్మల వెంకట చలపతి, ఆలయ కమిటీ చైర్మన్ గుంటి రంగయ్య, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సేకు శ్రీనివాసరావు, ఆలయ పూజారి నల్లాన్ చక్రవర్తుల రాఘవాచార్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 14 ఆదివారం ఉదయం 7 గంటల నుండి ఆరాధన, విశ్వక్సేన పూజలు, రక్షాబంధనం, పంచామృతాభిషేకాలు, సింధూర పుష్పాలంకరణ, తమలపాకులతో అష్టోత్తర సహస్రనామ పూజలు, వడమాల సమర్పణ, విష్ణు సహస్రనామ పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

## సీఎం కప్‌ను విజయవంతం చేయాలి


నడిగూడెం, మే 12 (ప్రభాతవార్త)



ఈ నెల 15 నుండి 17 వరకు మండల స్థాయిలో నిర్వహించే సీఎం కప్‌ను విజయవంతం చేయాలని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడారు. ఐదు రకాల క్రీడలను నిర్వహిస్తున్నందున క్రీడాకారులను ఎంపిక చేసి అవకాశాన్ని ఉపయోగించుకునేలా చూడాలన్నారు. గ్రామాల్లో 18 నుండి 36 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన పురుషులు, మహిళలు క్రీడల్లో పాల్గొనేలా చూడాలన్నారు. క్రీడల్లో నైపుణ్యాలను ప్రదర్శించి ప్రతిభను చాటి జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలన్నారు. మండలానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో యర్రయ్య, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎస్ఐ ఎం. ఏడుకొండలు, ఎంపీవో లింగారెడ్డి, సూపరింటెండెంట్ సయ్యద్ ఇమామ్, పిఇటిలు వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సంతాపం తెలిపిన ఎమ్మెల్యే

నడిగూడెం, మే 12 (ప్రభాతవార్త)



నడిగూడెం మాజీ సర్పంచ్ దున్నా సుధాకర్ భార్య దున్నా వీరకుమారి మృతి పట్ల కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, కోదాడ నియోజకవర్గ బిఆర్ఎస్ మాజీ కన్వీనర్ కన్నంతరెడ్డి శశిధర్‌రెడ్డి, ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్ పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు సంతాపం ప్రకటించారు. ఆమె పార్థీవదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ పుట్టా రమేష్, బిఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు, వెంకటనర్సయ్య, నలమాద నారాయణరావు, నాగిరెడ్డి లింగారెడ్డి, అనంతుల మహేష్, కొండా ఉపేందర్, పల్లపు శ్రీనివాస్, యలకా వెంకటరెడ్డి, సోమయ్య, విజయరామారావు, రఫీ, చిలుకూరు జడ్పీటీసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## పశువులను జాతీయ రహదారిపైకి వదిలివేయవద్దు

మునగాల, మే 12 (ప్రభాతవార్త)

వేసవి కాలంలో పశువులను మేపడం కోసం రైతులు, పశు పెంపకందారులు 65వ నెంబర్ జాతీయ రహదారిపైకి వదిలి వేస్తున్నారని దీంతో పశువులు ప్రమాదాల బారిన పడుతున్నాయని వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పేర్కొన్నారు. పశువులకు ప్రమాద భీమా వర్తించకపోవడం వలన రైతులు ఎంతో విలువైన పాడి పశువులను నష్టపోవడంతో పాటు ఎంతో మంది ద్విచక్రవాహనదారులు, ప్రయాణీకులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. పశువులను జాతీయ రహదారిపైకి రాకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## కంటి వెలుగు శిబిరం ప్రారంభం

నడిగూడెం, మే 12 (ప్రభాతవార్త)



మండలంలోని సిరిపురం గ్రామంలో శుక్రవారం కంటి వెలుగు శిబిరాన్ని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం కంటి చూపు సమస్యలతో బాధపడే వారికి మంచి అవకాశాన్ని కల్పించిందన్నారు. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. అవసరమైన వారికి వెంటనే కళ్లద్దాలు కూడా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి, ఉపసర్పంచ్ శెట్టి సతీష్, ఎంపిటిసి శెట్టి జ్యోతి, వైద్యాధికారులు అప్పానాయక్, మధు, ఎంపిడివో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి, ఎఎన్ఎం విజయకుమారి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భోజనశాల నిర్మాణానికి విరాళం

నడిగూడెం, మే 12 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి దాత ముందుకు వచ్చి శుక్రవారం విరాళం ప్రకటించారు. నారాయణపురం సర్పంచ్ అట్లూరి నాగేందర్‌రెడ్డి పుష్ప దంపతులు 100 కట్టల సిమెంట్‌ను విరాళ ంగా అందజేసినట్లు ట్రస్టు అధ్యక్షులు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా దాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో మహేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## రేషన్ షాపు ఏర్పాటు కోసం ఆర్డీఓకు వినతి

*చౌటుప్పల్, మే 12 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలంలో నూతనంగా ఏర్పడిన అల్లందేవి చెర్వు గ్రామానికి నూతన రేషన్ షాపును మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం ఆ గ్రామానికి చెందిన సుర్వి రాజు, వెంకటేవం, లింగస్వామిలు చౌటుప్పల్ ఆర్డిఓ వెంకట ఉపేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అల్లందేవిచెర్వు పరిధిలో గొల్లగూడెం, నాగవారిగూడెం కలిపి మొత్తం 280 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. రేషన్ తీసుకునేందుకు సర్వేల్ గ్రామం 3 కిలో మీటర్ల దూరంలో ఉందని, అల్లందేవిచెర్వులో నూతన రేషన్ షాపును ఏర్పాటు చేస్తే ప్రజలకు మరింత చేరువౌతుందని కోరారు.

## తైక్వాండో వేసవి శిబిరాన్ని సందర్శించిన జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి ధనుంజనేయులు


*సంస్థాన్‌నారాయణపురం, మే 12 ప్రభాతవార్త*



తైక్వాండో వేసవి ఉచిత శిక్షణ శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల ఆవరణలో స్పోర్ట్స్ క్లబ్ నారాయణపురం, జిల్లా యువజన, క్రీడల శాఖ సంయుక్త ఆద్వర్యంలో నిర్వహిస్తున్న తైక్వాండో ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని జిల్లా యువజన, క్రీడల అధికారి కె.ధనుంజనేయులు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను జిల్లా యువజన, క్రీడల అధికారిగా నా సొంత ఊరు అయిన నారాయణపురంలో నేను చదివినటువంటి పాఠశాలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని మంజూరు చేయడం సంతోషంగా ఉందని, ఈ ప్రాంత పిల్లలు తైక్వాండోలో మంచి ప్రతిభ కనపర్చాలన్నారు. నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన దీప క్రాంతిరెడ్డి దశ నుంచి స్పోర్ట్స్ స్కూల్ హాకీంపేటలో చదివి ఈ రోజు ఇంటర్నేషనల్ స్థాయిలో ఆడే విధంగా ప్రావిణ్యం సంపాదించారన్నారు. అతడిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు ఉత్తమ ప్రతిభ కనపర్చాలన్నారు. ఈ సందర్భంగా ఆలాపహారంగా అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు సిలివేరు సైదులు, తైక్వాండో మాస్టర్ మల్లేశం, గొల్లూరి సాయి, సిబ్బంది గుజ్జరి మురళి తదితరులున్నారు.

## అల్లందేవిచెర్వులో నూతన రేషన్ షాపు కోసం అదనపు కలెక్టర్‌కు వినతి

*సంస్థాన్‌నారాయణపురం, మే 12 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గ్రామం నుంచి నూతనంగా ఏర్పడిన అల్లందేవిచెర్వు గ్రామానికి నూతన రేషన్ షాపును మంజూరు చేయాలని కోరుతూ ఆ గ్రామ సర్పంచు సుర్వి యాదయ్యగౌడ్ శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి విన్నవించారు. అల్లందేవిచెర్వు పరిధిలో గొల్లగూడెం, నాగవారిగూడెం కలిపి మొత్తం 280 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. రేషన్ తీసుకునేందుకు సర్వేల్ గ్రామం 3 కిలో మీటర్ల దూరంలో ఉందని, అల్లందేవిచెర్వులో నూతన రేషన్ షాపును ఏర్పాటు చేస్తే ప్రజలకు మరింత చేరువౌతుందని కోరారు.

# బతుకమ్మలతో నిరసన తెలిపిన జూనియర్ పంచాయితీ కార్యదర్శులు

*నల్లగొండ టౌన్, మే 12 ప్రభాతవార్త*

సర్వీస్ క్రమబద్దీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్, అవుట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శుల శాంతియుత నిరవధిక సమ్మెలో భాగంగా శుక్ర వారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బతుకమ్మలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి బిఎస్పీ రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ కవిత, జిల్లా స్థాయి నాయకులు, ఎస్సీ, ఎస్టీ టీచర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కొంపల్లి భిక్షపతి, బీసీ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ యాదవ్, బీసీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శంకర్‌గౌడ్, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్ పాల్గొని వారి మద్దతు తెలియజేస్తూ సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ పంచాయితీ కార్యదర్శులను వారి నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణిస్తూ రెగ్యులర్ చేయాలని, చనిపోయిన



పంచాయితీ కార్యదర్శుల కుటుంబాలకు న్యాయం చేయాలని, అవుట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులను జూనియర్ పంచాయితీ కార్యదర్శులుగా పరిగణించాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణలో బహుజన రాజ్యం రావడం ఖాయం

*చిట్యాల, మే 12 ప్రభాతవార్త*

తెలంగాణలో బిఎస్పీ అధికారంలోకి వస్తే ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సీఎం అవుతారని ఆ పార్టీ అధినేత్రి మాయావతి ప్రకటించడం పట్ల నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని హర్షం వ్యక్తం చేశారు. బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరిగినన్ని రోజులు యూపీలో బిఎస్పీ గెలిచిందని తెలిపారు. ఈవిఎం ద్వారా ఎన్నికలు మొదలైనప్పటి నుండి బిజెపి గెలుస్తుందన్నారు. సీఎం కెసిఆర్ యుపి పాలనను కాపీ కొట్టాలని చూశారని, తాము చేసినట్లు మూడెకరాల భూమి ఇవ్వలేకపోయారని విమర్శించారు. కెసాఆర్ అంబేద్కర్ రాజ్యాంగం మారుస్తాను అన్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను ఎన్నికల్లో గెలవనివ్వలేదని గుర్తు చేశారు. ఓ కుటుంబం తెలంగాణను దోచుకుంటుందని దుయ్య బట్టారు. ప్రగతి భవన్ మీద నీలి జెండా ఎగరేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 213 రోజులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలంగాణలో పర్యటించారని అధికార పార్టీ వాళ్లు ఎన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్ర వా వ్యప్తంగా పర్యటించి దిగ్విజయంగా పూర్తి చేశారని తెలిపారు.



## ఆత్మీయ సత్కార సభను విజయవంతం చేయాలి

*కోదాడ టౌన్, మే 12 ప్రభాతవార్త*

హైద్రాబాద్‌లోని పొట్టి శ్రీరాములు విశ వ్వవిద్యాలయంలోని ఎన్‌టిఆర్ కళామందిరంలో ఈ నెల 14న కోదాడ ఆత్మీయ ప్రచార సమితి సతా ్కర సభను విజయవంత ం చేయాలని నిర్వాహకులు సంఘోజ నాగచారి, అమరగాని కృష్ణయ్యలు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోదాడ ప్రాంత వాసులు ఉదో ్యగ వ్యాపారాలతో పాటు పలు కారణాలతో హైద్రాబాద్‌లో స్థిరపడ్డారని ఊరు మారినప్పటికీ మూలాలు అక్కడే ఉన్నాయని అక్కడి మధురస్మృతులను మరోసారి గుర్తుకు తెచ్చుకునేందుకు వివిధ రంగాల్లో కోదాడ ప్రాంతంలోని ప్రముఖులకు సభలో సత్కరించనున్నట్లు పేర్కొన్నారు. విశ్రాంత ఆంధ్ర ఉపన్యాసకులు శ్రీరామకవచం వెంకటేశ్వరరావు, మంత్రిప్రగడ భరతారావు, తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్, పంచాయితీరాజ్ కమీషనర్ మంత్రిప్రగడ హనుమంతరావుతో పాటు పలువురు ప్రముఖులను సత్కరించనున్నట్లు పేర్కొన్నారు. కోదాడ ప్రాంతవాసులు, మిత్రులు, శ్రేయోభిలాషులు సభకు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## రోగులకు సేవ చేయడంలో నర్సుల పాత్ర ప్రత్యేకం

*చిట్యాల రూరల్, మే 12 ప్రభాతవార్త*

రోగులకు సేవ చేయడంలో నర్సుల పాత్ర ప్రత్యేకమైనదని, వారు దైవంతో సమానమని యువజన సంఘాల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ అన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని చిట్యాల



మండలంలోని వట్టిమర్తి గ్రామంలో హరికృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర భ్ంగా గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరంలో వైద్య సేవలందిస్తున్న నర్సులను ఆయన శాలువాతో సన్మానించి నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలని ఎంతో మంది ఆలోచిస్తారని కానీ అది కొందరికే సాధ్యమవుతుందన్నారు. అలాంటి వృత్తియే నర్సింగ్ అని పేర్కొన్నారు. నర్సులు అన్ని వర్గాల ప్రజలకు సేవలందించి అందరి మన్ననలు పొందుతున్నారని, చిరునవ్వుతోనే వారు సపర్యలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. స్రవంతి, పద్మ, స్వరాజ్యం, పుష్పలత, పద్మలత, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## డైకిన్ ఎయిర్ కండీషన్ షోరూం ప్రారంభం

*నల్లగొండ టౌన్, మే 12 ప్రభాతవార్త*

పట్టణంలోని మజీదా గడియారం సెంటర్ సమీపంలో మదీనా మజీద్ సెంటర్ వద్ద నూతనంగా ఆధునిక హంగులతో సౌకర్యాలతో ఏర్పాటు చేసిన డైకిన్ ఎయిర్ కండీషన్ షోరూమ్‌ను ఆ కంపెనీ రీజనల్ డైరెక్టర్ ఎన్. కుటుంబరావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైకిన్ కంపెనీ దేశవ్యాప్తంగా ప్రజాధరణ పొంది నాణ్యతకు మారుపేరుగా ప్రసిద్ధిగాంచిందన్నారు. ఈ షోరూమ్ నల్లగొండలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ పని చేస్తుందని, పట్టణ ప్రజలు అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. గత సంవత్సరం ఎయిర్ కండీషన్‌లు దేశంలో భారీగా అమ్ముడుపోయాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ గణేష్‌రావు, షోరూమ్ ఓనర్ హమీద్, షోరూమ్ ఏసీ హెడ్ జగదీష్, సర్వీస్ సెంటర్ శివ, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపుకు కృష చేయాలి

*నల్లగొండ టౌన్, మే 12 ప్రభాతవార్త*



హరిత శుక్రవారం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కెవి రమణాచారి మున్సిపల్ సిబ్బందితో కలిసి మర్రిగూడ జంక్షన్ బుద్ధవనం వద్ద నాటిన మొక్కలకు నీటిని పట్టారు. ఈ సందర్బగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలు ప్రతి శుక్రవారం తమ ఇంటి పరిసరాల్లోని మొక్కలకు పాదులు తీసి నీటిని పోసి సంరక్షించుకోవాలన్నారు. అలాగే కుండీలు, కూలర్లలో నీరు నిల ్వ ఉండకుండా చూసుకుని ఫ్రైడే డ్రైడేగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్‌కుమార్, వెంకన్న, ఎసిపి నాగిరెడ్డి, ఎఇ రవీందర్, హరితహారం సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ

*ఆలేరు, మే 12, ప్రభాతవార్త:*

ఆలేరు మండల కేంద్రంలోని కొల్లూరు గ్రామంలో పిల్లి శ్రీను ఇటీవల అనార్యోగంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి సహకారంతో గ్రామశాఖ అద్యక్షులు జనగాం శ్రీపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించి దశదినకర్మకు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దశరథ, మాజీ సర్పంచ్ శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండలస్థాయి సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలి

**- ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు**

మేళ్ళచెరువు మే 12 (ప్రభాతవార్త)

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సిఎం కప్ ఆటల పోటీల నిర్వహణపై జరిగిన సన్నాహక సమావేశంలో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడా కారులను ప్రోత్సహించేందుకు దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఛీఫ్ మినిస్టర్ కప్-2023 క్రీడలను మండలస్థాయిలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 15 నుండి 17వ తేది వరకు మండలస్థాయిలో, తదుపరి 22నుండి 24 వరకు జిల్లాస్థాయిలో, తదుపరి 28 నుంచి 31 వరకు రాష్ట్ర స్థాయిలో సిఎం కప్ క్రీడలు ఉంటాయని అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో క్రీడలు నిర్వహిస్తామని, ఈ క్రీడాపోటీలలో పురుషులకు, మహిళలకు ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, 100 మీటర్ల పరుగుపందెం, షాట్‌పుట్ ఆటలలో 15 సంవత్సరాల నుండి 36 సంవత్సరాల వయసు గల పురుషులు, మహిళలంతా ఆటలలో పాల్గొని మండలస్థాయిలో గెలుపొంది జిల్లాస్థాయికి, రాష్ట్రస్థాయి ఆటలకు ఎంపిక



కావాలని, మేళ్ళచెరువు మండలానికి గొప్ప పేరు ప్రఖ్యాతులు తేవాలని కోరారు. గెలుపొందిన వారికి మండలస్థాయిలో, జిల్లాస్థాయిలో, రాష్ట్రస్థాయిలో మెరిట్ సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. రాష్ట్రస్థాయిలో గెలుపొందిన జట్టులకు బంగారం, రజిత, కాంస్య పతకాలు, ప్రథమ బహుమతి రూ.1 లక్ష నగదు, ద్వితీయ బహుమతి రూ.75 వేల నగదు, మూడవ బహుమతి రూ.50 వేలు, వ్యక్తిగత ఆటలకు బంగారం, రజిత, కాంస్యతోపాటు నగదు బహుమతులు ప్రథమ రూ.20వేలు, ద్వితీయ రూ.15వేలు, తృతీయ రూ.10వేలు అందజేయడం జరుగుతుందన్నారు. మండల స్థాయి కమిటిలో చైర్మన్‌గా ఎంపిపి, సభ్యులుగా జడ్‌పిటిసి, తహసిల్దార్, మండల విద్యాధికారి, పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, పిఈటిలు క్రీడల ఉపాధ్యాయులు, కన్వీనర్‌గా మండల అభివృద్ధి అధికారి ఉంటారని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలోగల యువ పురుషులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని, గ్రామీణ ప్రాంత క్రీడాకారులతో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ క్రీడాపోటీలను గ్రామీణ క్రీడాకారులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి గ్రామంలోగల ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, స్కూల్ కమిటిల సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు, మహిళాసంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు, యువజన సంఘాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మండలస్థాయి ఆటల పోటీలను ఉత్సాహభరితంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి సైదానాయక్, మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ గార్లపాటి వాసుదేవరావు, ఏఎస్ఐ ఆనందనాయక్, ఏపివో శైలజ, క్రీడా ఉపాధ్యాయులు లక్ష్మిరాజ్యం, ఉపేందర్‌రావు, ఉస్మాన్‌తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి జయంతి ఉత్సవాలు

హుజూర్‌నగర్‌రూరల్ మే 12 (ప్రభాతవార్త)



మండలంలోని గోపాలపురం గ్రామంలో వెంచేసియున్న శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో స్వామివారి జయంతి సందర్భంగా శుక్రవారం మొదటిరోజు ఉదయం 6గంటలకు సుప్రభాతం, 7 గంటలకు మామిడితోరణాలంకరణ, స్వామి వారికి మన్యుసూక్తంతో అభిషేకం, ఆకుపూజ, ఆరగింపు, మంగళశాసనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సాతులూరి వెంకటేశ్వర్లు, ఈవో పి.వి.చలపతి, సర్పంచ్ శాసనాల నాగసైదులు, ఎంపిటిసి చీకూరిరాజారావు, ధర్మకర్తలు పేరూరు వెంకటేశ్వర్లు, చీకూరి సైదయ్య, నందిగామ సైదమ్మ, నేలపట్ల రాఘవయ్య, పొదిల గోపాలకృష్ణ, మాజీ చైర్మన్ చీకూరి సోమయ్య, కాల్వ చినవెంకటేశ్వరరావు, సుందరయ్య, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య కారణంతో వ్యక్తి మృతి

హుజూర్‌నగర్‌టౌన్ మే 12 (ప్రభాతవార్త)



పట్టణంలోని చింతలబజార్ 23వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగెండ్ల సుగ్రీవ (55) శుక్రవారం ఉదయం అనారోగ్య కారణాలతో మృతి చెందారు. వారి కుటుంబసభ్యులకు మున్సిపాల్టీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కౌన్సిలర్ జక్కుల వీరయ్య, అమరబోయిన సతీష్,ఎల్ల విజయ్‌లు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమగాని ప్రదీప్, కర్నె నాగరాజు, తండు సాయిరాం, చంద్రగిరి రాము, తురక నర్సింహారావు, ఎండి.మజీద్, మేపాల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ వీఆర్ఏల ఆందోళన

దామరచర్ల మే 12 (ప్రభాతవార్త)

ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని తమ సమస్యలు పరిష్కరించాలంటూ శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వీఆర్ఏ జేఏసి జిల్లా కోచైర్మన్ వల్లా ప్రవీణ్ మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికలకు ముందు సమస్య పరిష్కరిస్తామంటూ సమ్మె చేస్తున్న వీఆర్ఏల చేత సమ్మె విరమింపజేసిన కెసిఆర్ సర్కార్ ఇంత వరకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని అన్నారు. పే స్కేల్ ఇస్తామని, వారసత్వ ఉద్యోగాలు కల్పిస్తామని, ప్రమోషన్లు ఇస్తామని అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఇంత వరకు సమస్యను పరిష్కరించలేదని అన్నారు. ఇప్పటికే దాదాపు 80మంది వీఆర్ఏలు మృత్యువాత పడ్డా ప్రభుత్వం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 80రోజుల సమ్మె కాలం వేతనం



కూడా ఇవ్వకుండా ప్రభుత్వం మొండిచేయి చూపిందని అన్నారు. ఇప్పటికైనా తమ సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బొజ్జ శ్రీనివాస్, షేక్ జానీపాషా, బెజ్జం కల్యాణ్, గండెల రామచంద్రయ్య, నాగిరెడ్డి లక్ష్మి, చెన్నబోయిన నాగయ్య, విజయ్‌కుమార్, కోట బాలకృష్ణ తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

హుజూర్‌నగర్‌రూరల్ మే 12 (ప్రభాతవార్త)



మండలంలోని బూరుగడ్డ మాచారం గ్రామంలో ఇటీవల అనారోగ్యకారణాలతో మరణించిన అమరబోయిన లింగయ్య దశదిన కర్మ సందర్భంగా 50 కేజీల బియ్యంను గ్రామ సర్పంచ్ షేక్ సలీమా రంజాన్ వారి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ అలీంపాషా, గండు సైదులు, ఆవుల వెంకటయ్య, గండు చినసైదులు,వేముల సైదులు, చింతలచెరువు ఉపేందర్, పొదిల నర్సింహారావు, బద్దిగడ్డం నర్సింహారావు, చిమట వినోద్, పుల్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

నేరేడుచర్లటౌన్ మే 12 (ప్రభాతవార్త)



నేరేడుచర్ల వాసవి వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అంతర్జాతీయ నర్సులదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లు ఫిమేల్స్ ఎం.పుష్పావతి, వై.స్వాతి, ఎం.యశోద, ఎం.రేణుక, ఎం.మమతలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ప్రజలను ఆరోగ్యంపై చైతన్యం చేస్తూ వ్యాధుల నివారణకు నర్సులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. వ్యాధులు రాకుండా సకాలంలో టీకాలు వేయడం, చికిత్సలు అందజేసి చేస్తున్న సేవలు మరువలేనివన్నారు. కరోనా సమయంలో నర్సులు అందించిన సేవలు ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బస్తీ దవాఖానా వైద్యులు బండి వంశీకృష్ణ,వాసవిక్లబ్ జిల్లా జాల్లా జాయింట్ సెక్రటరీ రాచకొండ శ్రీనివాసరావు, వాసవిక్లబ్ అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్, వనితాక్లబ్ ప్రధాన కార్యదర్శి పొలిశెట్టి సంధ్య, ఉపాధ్యక్షుడు పొలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షుడు కందిబండ శ్రీనివాసరావు, సభ్యుడు జూలూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ దవాఖానా వైద్యాధికారిగా బండి వంశీకృష్ణ

నేరేడుచర్లటౌన్ మే 12 (ప్రభాతవార్త)



నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో రామాపురంలో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానా వైద్యాధికారిగా బండి వంశీకృష్ణ పదవీ బాధ్యతలు చేపట్టారు. నూతన వైద్యాధికారిగా నియమితులైన వంశీకృష్ణ మొట్ట మొదటిసారిగా నేరేడుచర్ల బస్తీ దవాఖానాకు వైద్యాధికారులుగా నియమితులైనారు. బస్తీ దవాఖానా ప్రారంభించనందున ప్రస్తుతం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో విధులు నిర్వహిస్తున్నారు.

## రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి పనులను వేగవంతంగా చేయిస్తాం

మేళ్ళచెరువు మే 12 (ప్రభాతవార్త)



మండలకేంద్రమైన మేళ్ళచెరువు సమీపాన గల రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణ పనులను శుక్రవారం దక్షిణ మధ్యరైల్వే జోనల్ కమిటి మెంబర్ యరగాని నాగన్న పరిశీలించారు. తదుపరి వెంటనే అధికారులతో ఫోన్‌లో చర్చించారు. 45 రోజులలోపు వేగవంతంగా నిర్మాణ పనులు పూర్తి చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసి చైర్మన్ శెట్టి రామచంద్రరావు, సోమిరెడ్డి వెంకటరెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

## బాలల పరిరక్షణ కమిటీల ఎంపిక

అడవిదేవులపల్లి మే 12 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని ముదిమాణిక్యం గ్రామపంచాయితీలో గ్రామసర్పంచ్, ఉపసర్పంచ్ అధ్యక్షతన ఐసిడిఎస్, ఐసిపిఎస్ ఆధ్వర్యంలో నూతన బాలల పరిరక్షణ కమిటీ శుక్రవారం ఎంపిక చేశారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ తుమ్మల ఏడుకొండలు, ఉపసర్పంచ్ గువ్వల గురవయ్య మాట్లాడుతూ మనగ్రామంలో బాల్య వివాహాలు, భ్రూణహత్యలు, పసిపిల్లల అమ్మకాలు జరగకుండా చూడటంతోపాటు స్కూల్ డ్రాపౌట్స్‌ను నిర్మూలించడంపై ప్రతి ఒక్కరు బాధ్యతలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి, డిసిపియు సిబ్బంది రమణి, వార్డుమెంబర్లు నాగలక్ష్మి, పున్నమ్మ, బిల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, కుమారి, గ్రామపెద్దలు ఆదినారాయణ,కోటేశ్వరరావు, అంగన్‌వాడీ టీచర్లు అన్నపూర్ణ, నాగలక్ష్మి, గ్రామపెద్దలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్సిజన్ లోపం వల్ల వచ్చే చేపల మృతిపై అప్రమత్తంగా ఉండాలి

**పెన్‌పహాడ్, మే 12, (ప్రభాతవార్త):**

గ్రామీణ చెరువులలో చేపల పెంపకం చేస్తున్న రైతులు వేసవిలో ఆక్సిజన్ లేమి వల్ల కలిగే చేపల మృతులపై అప్రమత్తంగా ఉండాలని కెవికె సీనియర్ శాస్త్రవేత్త బి. లవకుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో ఎర్రచెరువులో ఆక్సిజన్ లోపం వల్ల మృతి చెందిన చేపలను పరిశీలించి నివారణకు పలు సూచనలు చేసి మాట్లాడారు. నీటి కలుపు మొక్కలు అధికంగా ఉన్న చెరువులో రాత్రి పూట బొగ్గు పులుసు వాయువులు విడులవుతాయని తద్వారా వేసవిలో రాత్రి సమయంలో చెరువులలో ఆక్సిజన్ విలువలు క్రమంగ తగ్గుతూ తెల్లవారు జామున 3, 4 గంటలకు 2 పీపీ యం కన్న తగ్గిపోయి చేపల శ్వాస క్రియ సక్రమంగా జరుగక చేపలు నీటి ఉపరితలమునకు వచ్చి నోరు పైకి ఎత్తి ఆక్సిజన్ కొరకు గాలిని పీలుస్తూ ఉంటాయని అన్నారు. హైడ్రోజన్ పెరాక్సైడ్ 500 నుండి మి.లి లేదా కాల్షియం పెరాక్సైడ్ 500 గ్రాములు ఎకరాకు లేదా గుల్ల సున్నం 30 కేజీలు ఎకరాకు చొప్పున చల్లి నీటి మార్పిడి, నీటిని ఎత్తి



పోయం మొదలగు చర్యల వల్ల చేపల మృతిని తగ్గించుకోవచ్చునని అన్నారు. ఈ పర్యటనలో కేవీకె శాస్త్రవేత్తలు సీహెచ్ నరేష్, ఏ కిరణ్, రైతులు, రణపంగ దుర్గయ్య, మామిడి శ్రీదర్, జానయ్య, సోమయ్య, సైదులు, రాంబాబు, ప్రణయ్, లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దురాజ్‌పల్లి ఎక్స్‌రోడ్ యందు వాహనముల తనిఖీ






**ఇద్దరిని పట్టుబడి, తామే దొంగతనం చేసినామని వెల్లడి**

**జిల్లా ఎస్పీ**

**సూర్యాపేట, మే 12, (ప్రభాతవార్త):**

జిల్లా కేంద్రంలోని తిమ్మాపురం గ్రామం యందు రణబోతు కనకా రెడ్డి ఇంట్లో నుండి రూ.7,50,000లు మరియు 13 తులాల బంగారు వస్తువులు ది.31/10/2022 తేదిన ఎవరో గుర్తి తెలియని దొంగలు దొంగలించుకపోయినారు అని దరఖాస్తు రాగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనది. ది. 12/05/2023 రోజున దురాజ్‌పల్లి ఎక్స్ రోడ్ యందు వాహనముల తనిఖీలో అనుమానస్పదముగా ఆటో యందు వెల్లుచుండగా ఇద్దరినీ పట్టుబడి చేయగా తామే దొంగతనం చేసినామని తెలిపారు. 1.ఖమ్మంపాటి నాగేశ్వర్ రావు తండ్రి వెంకన్న, వయసు 31, కులం చాకలి, వృత్తి: ఆటో డ్రైవర్ మహమ్మదాపురం, పెన్‌పహాడ్ మండలం, సూర్యాపేట జిల్లా, 2. అంగోతు నాగరాజు తండ్రి వీర్య, వయసు 31 సంలు, కులము లంబాడ, వృత్తి: డ్రైవర్, లాల్ సింగ్ తండా, మహమ్మదాపురం, పెన్‌పహాడ్ మండల, సూర్యాపేట జిల్లా, 3. సయ్యద్ ఆల్తాఫ్ ఆఫ్రోజ్ నాజర్ అప్పు నజీర్ తండ్రి ఖుద్దుస్ బక్షి, వయస్సు 40 సం,లు, నివాసం నవపేట, చీర్ల ప్రకాశం, జిల్లా ఆంధ్రప్రదేశ్, సీజ్ చేసిన నగదు: రూ.3,80,000 బంగారు ఆభరణములు

# దీక్షకు సంఘీబావం తెలిపిన ఓబీసీ మోర్చా అధ్యక్షులు

**ఆలేరు, మే 12, (ప్రభాతవార్త):**



ఆలేరు మున్సిపల్ పరిధిలో అసంపూర్తిగా ఉన్న అండర్‌పాస్ నిర్మాణం కోసం గత 42 రోజులుగా చేస్తున్న బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షకు సంఘీబావం తెలిపిన భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా హైదరాబాద్ నగర అధ్యక్షులు చిట్లబోలు వినోద్ యాదవ్ శుక్రవారం రోజున సంఘీబావం తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే రెండు మార్గాలను కలిపే ఈ పనిని కేంద్ర ప్రభుత్వం తన వంతుగా పని పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వం నిధులతో చేయాల్సిన పనులను గత నాలుగు సంవత్సరాలుగా నుండి కాలయాపన చేయడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని, అండర్‌పాస్ పూర్తి అయ్యేవరకు బీజేపీ ఆధ్వర్యంలో దీక్షలు కొనసాగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బడుగు జాంగిర్, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ శ్రీను, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమిటీ కారి కృష్ణ, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు పేరానందు కటకం వెంకటేశు, వినయ్‌కుమామార్, బొట్ల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# మూడు లక్షల విలువగల మేకలు చోరీ

**ఆలేరు, మే 12, (ప్రభాతవార్త):**



ఆలేరు మండల కేంద్రంలో కందిగడ్డ తండా గ్రామానికి చెందిన గుగులోతు రవికి చెందిన 22 మేకలు 2 గొర్రెల్లు దొంగతనానికి గురైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బుధవారం రాత్రి యధావిదిగా రవి తన మేకలు గొర్రెను బావి దగ్గర కొట్టంలోకి పంపించి కందిగడ్డ తండాలోని తన ఇంటికి వెళ్లిపోయాడు. మరునాడు ఉదయం వచ్చేసరికి కొట్టంలో ఒక గొర్రె మేక లేకపోవడం పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసాడు. పోలీసులు వచ్చి విచారణ చేపట్టి కేసు నమోదు చేసారు. సుమారు మూడు లక్షల విలువగల గొర్రెలు మేకలు అమ్ముకొని వచ్చిన డబ్బులతో తన కూతురు పెళ్లి చేద్దామనుకునేలోపే ఇలా జరగడం ఆ కుటుంబానికి తీవ్ర వేదన మిగిల్చింది. దర్యాప్తు ముమ్మరం చేసి తన జీవలను తిగిరి అప్పజెప్పాలని బాదితులు వేడుకుంటున్నారు.

# శ్రీ కనకదుర్గాదేవి 8వ వార్షికోత్సవం

**ఆలేరు, మే 12, (ప్రభాతవార్త):**



ఆలేరు పట్టణ కేంద్రంలో శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో శ్రీ కనుకదుర్గా దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ 28 రోజున ఆదివారం గణపతి పూజ, పుణ్య వచనము, వృత్తిక వనము, అమ్మవారికి అభిషేకములు నిర్వహించ బడును, 29న కనకదుర్గాదేవి, మల్లికార్జున స్వామి కళ్యాణం నిర్వహించబడును, 30న బక్తులు అమ్మవారికి బోనాలు సమర్పిస్తారని తెలిపారు. పట్టణ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్య క్షులు కొలుపుల హరినాథ్, మంగ నర్సింహులు, బేతి రాములు, పుట్ట మల్లేష్, తునికి దశరథ, ఐత వెంకటేష్, బింగి నర్సింహులు, దూడల రవి, గణగాని రాము, బలరాజ్, శివ, సముద్రాల శ్రీదర్, అన్నికుల సంఘాల పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ మండల నిర్వహణ కమిటీ ఎన్నిక

**ఆలేరు, మే 12, (ప్రభాతవార్త):**



ఆలేరు మండల కేంద్రంలో ఈ నెల 15 నుంచి 17 వరకు సీఎం కప్ క్రీడలకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల కార్యనిర్వాహన కమిటీ సభ్యులుగా సీయం కప్ క్రీడల కన్వీనర్ ఎంపీపీ గందమళ్ల అశోక్, క్రీడల మెంబర్ జెడ్‌పీటీసీ శ్రీ కుడుదల నగేష్, క్రీడల కన్వీనర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆలేరు జ్ఞానప్రకాష్ రావు, మండల క్రీడల మెంబర్ తహశీల్దార్ రామకృష్ణ, మండల క్రీడల మెంబర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటశ్రీను, క్రీడల మెంబర్ ప్రధానోపాధ్యాయులు కేతావత్ రవీందర్, పీడీటీ మురళి క్రీడల మెంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పీఈటీ శ్రీ పూల నాగయ్య నియమించబడిన కమిటీ సీయం కప్ క్రీడల నిర్వహణ గురించి మంతపురి సర్పంచ్ లావణ్యలను కార్యనిర్వాహణ కమిటీగా ఎన్నుకోవడం జరిగిందని ఎంపీడీఒ జ్ఞాన ప్రకాష్ ఓ ప్రకటనలో తెలిపారు.

# గ్రామాభివృద్దే ధ్యేయం

**కొండమల్లేపల్లి, మే 12 (ప్రభాతవార్త**



గ్రామాభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు సర్పంచ్ పంది రుద్రమ్మశ్రీను అన్నారు. శుక్రవారం మండలంలోని చింతకుంట్ల గ్రామపంచాయితీలో ఎద్దుమునిగల్ ఎక్స్ రోడ్డు నుంచి చింతకుంట్ల వరకు రూ.1.34కోట్ల బిటి రోడ్డు నిర్మాణ పనులతో పాటు గ్రామంలో 500మీటర్ల సిసిరోడ్డు పనులను సర్పంచ్ పంది రుద్రమ్మశ్రీను కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో దశలవారీగా3 సిసిరోడ్లు, అండర్ డ్రైనేజీ పనులు ఏర్పాటు చేస్తామన్నారు. ఎండకాలం దృష్ట్యా గ్రామంలో మంచినీటి సమస్యలేకుండా చేసేందుకు కృషి చేస్తున్నానని అన్నారు. గ్రామాభివృద్ధికి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు కాశయ్య, సాలమ్మ, ఎల్లయ్య, ఇద్దయ్య, రాజయ్య, చెన్నయ్య, శ్రీను, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దైవచింతనతో మానసిక ప్రశాంతత

**ఎంఎల్ఎ రమావత్ రవీంద్రనాయక్**

**కొండమల్లేపల్లి, మే 12 (ప్రభాతవార్త**



దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎంఎల్ఎ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని కేశ్యాతండా గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వార్షికోత్సవం వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ప్రతి సిఎం కెసిఆర్ తెలంగాణలో దేవాలయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దస్రునాయక్, యూత్ మండల అధ్యక్షుడు రమావత్ తులసీరాం నాయక్, సర్పంచ్ రమావత్ రాములు, రమావత్ బీంసింగ్ నాయక్, జవహర్ లాల్, శ్రీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాల్ పట్టణాభివృద్ధికి కృషి చేస్తా

**...ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**



*చింతపల్లి,12మే,(ప్రభాతవార్త):*
మాల్ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా మారుస్తా అని పట్టణ అభివృద్ధికి కృషి చేస్తా అని దేవరకొండ శాసన సభ్యులు,నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలం మాల్ పట్టణంలో రూ.55కోట్లతో చేపడుతున్న డ్రైనేజి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల పట్టణా భివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని , మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. రైతు సంక్షేమం కోసం రైతుబంధు ,రైతు భీమా, 24గంటల ఉచిత విద్యుత్ , తదితర పథకాల గురించి గ్రామస్తులకు అవ గాహన కల్పించాలని కోరారు. అదేవిదంగా చింతపల్లి మండలంలోబిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా కంకణాల ప్రవీణ వెంకటొరడ్డిల వివాహ వార్షికోత్సవ వేడుకలను అభి మానులు, కార్యకర్తలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రవీంద్రకుమార్ హాజరై దంపతులకు వివాహవార్షి కోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో నల్లగొండ జిల్లా స్త్రీశుసంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటి చైర్మన్ , చింతపల్లి జెడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటొరెడ్డి,ఎంపిపి కొండూరు భవానిపవన్, స్థానిక సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటొరెడ్డి, చింతపల్లి మండల రైతుబంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు ,బిసి సెల్ అధ్యక్షులు అండెకార్ అశోక్, మైనార్టీ అధ్యక్షులు చాంద్‌పాషా , బిఆర్ఎస్ పార్టీ యస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు కొండూరి శ్రీనివాస్ , పూల యాదయ్య, అండెకార్ వెంకటేష్, రాటకొండ నరేంద్ర ప్రసాద్, నాదిరి రమేష్, బాదేపల్లి నీరంజన్ , కేశగోని రవీందర్, ముద్దం జోగయ్య, మల్లోజు జగన్ చారి,నారాయణ, శ్రీనునాయక్, సిమర్ల శ్రీను, రాములు గౌడ్, బాలాజీ , రమేష్, కెసిఆర్, గోపి. బిఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన వ్యవసాయ సంచాలకులు ఎల్లయ్య

*చండూరు.12మే,(ప్రభాతవార్త):*
చండూరు మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మునుగోడు వ్యవసాయ సంచాలకులు డి.ఎల్లయ్య శుక్రవారం సందర్శించారు.ధాన్యం రాశులను,కొనుగోలు నిర్వాహకులకు సంబందించి రికార్డులను పరిశీలించారు.అనంతరం ఆయన రైతలతో మాట్లాడతూ రైతుసోదరులంతా తప్పని సరిగా ధాన్యాన్ని తాలు లేకుండా తూర్పారపట్టుకోవాలని , తేమ 17శాతంలోపు వచ్చేవిదంగా ధాన్యం ఆరబెట్టుకోవాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ఎప్పటికప్పుడూ లారీలు, బస్తాలు సమసకూర్చుకుని వీలైనంత త్వరగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నారు. జిల్లాలో ఇంకా వర్షం వచ్చే సూచనలు ఉన్నట్లు వాతావరణ శాఖవారు తెలిపినందున కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు పంపాలని , అదేవిదంగా కొనుగోలు కేంద్రంలో ధాన్య కుప్పలు తడవకుండా పట్టాలు కప్పుకునేవిదంగా రైతలను అప్రమత్తం చేయాలన్నారు. అనంతరం మార్కెట్ కమిటి మీటింగ్ హాల్‌లో వ్యవసాయ విస్తరణ అధికారులు పామ్ ఆయిల్ వేసుకునే రైతుల వివరాలను సేకరించి వారితో మాట్లాడి సంబందింత ఉద్యానవన శాఖ అధికారికి వివరాలు అందించి పామాయిల్ సాగు విస్తీర్ణాన్ని పెంచాలని తెలపారు. పిఎం కిసాన్ కెవైసి చేసుకోని రైతులను గుర్తించి వెంటనే కెవైసి చేసుకునేవిదంగా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.మల్లేష్, మండల విస్తరణ అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రారంభమైన దేవతామూర్తుల ప్రతిష్టాపన

*త్రిపురారం,12మే,(ప్రభాతవార్త):*



త్రిపురారం మండల కేంద్రంలో ఈ నెల 10నుండి 14 వరకు శ్రీపార్వతీ జడల రామలింగేశ్వర స్వామి శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవార్ల పున: ,ధ్వజ ,విగ్రహ ,యంత్ర ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు టిటిడి వేద పండితులు శైవాగమ శాస్త్ర ప్రావీణులు బ్రహ్మశ్రీ అల్లవరపు సుబ్రమణ్య దీక్షావధాని ఆధ్వర్యంలో కంఠీరవపూజ్యం విజయ్ కుమార్ శర్మ ,కృష్ణ శాస్త్రి ఆశిస్సులతో దేవి ఉపాసకులు ఎల్లయ్య స్వామి నాగరాజు నేతృత్వంలో అల్లవరపు కామేశ్వర శాస్త్రి, కార్తికేయ సాయి మణికంఠ శర్మ బ్రహ్మోత్సవంతో ఆలయ పూజారి నూతనపార్టీ లోకేష్ శర్మ, గ్రామ పురోహితులు జీడికంటి నరేంద్రాచార్యులతో వేదపండితులు వేద మంత్రోచ్చరణ మధ్య శాస్త్రోక్తంగా, సాంప్రదాయంగా మంగళవాయిద్యాల మధ్య నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం గణపతి పూజాది మార్జనలు,మూలమంత్ర జపములు, చండీహోమం, కుంకుమార్చన, పాదాభిషేకం, శాలిబలిహరణ, గ్రామోత్సవం, గ్రామ బలిహరణ, ధ్వజస్తంభం, దేవాతామూర్తులకు ధాన్యాదివాసం, హోమాది కార్యక్రమాలు,స్వామివారి తీర్థప్రసాదాల స్వీకరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనుముల శ్రీనివాస్‌రెడ్డి కవిత దంపతులతో అనేక పుణ్య జంటలు, పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిదంగా అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు.

## క్రీడా పోటీలకు ధరఖాస్తులకు ఆహ్వానం

*త్రిపురారం.12మే,(ప్రభాతవార్త):*
ఈ నెల 15నుండి 17వరకు మండల కేంద్రంలో నిర్వహించనున్న సిఎం కప్ క్రీడా పోటీలకు అర్హులైన అభ్యర్థులనుండి ధరఖాస్తులను ఆహ్వనిస్తున్నట్లు ఎంపిడివో ఆర్.అలివేలు మంగమ్మ తెలిపారు. శుక్రవారం స్థానికంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో క్రీడలు నిర్వహించబడతాయిని, 15నుండి 36ఏళ్ల వయసుగల యువతీ యువకులు పాల్గొనడానికి అర్హులని అన్నారు. అథ్లెటిక్స్, (100,400మీటర్లు) వాలీబాల్, ఖోఖో, కబడ్డి, తదితర ఉంటాయని,ఈ క్రీడలలో పాల్గొనదలచినవారు ఈ నెల 13సాయంత్రంలోగా ఆయా పంచాయితీ కార్యదర్శుల వద్ద,15న స్థానిక క్రీడా స్థలం వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. అదనపు సమాచారం కొరకు కె.రవీందర్ ,పిఇటి,పెద్దదేవులపల్లి ,9912149213ను సంప్రదించాలన్నారు.

## సన్‌షైన్ విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే

*చండూరు.12మే,(ప్రభాతవార్త):*
ఇటీవల ప్రకటించిన ఎస్ఎస్‌సి ఫలితాలలో రాష్ట్ర స్థాయి 10జిపిఎ సాధించిన సన్‌షైన్ పాఠశాల విద్యార్థులు బి.నవ్యశ్రీ, ఆర్.సాయి చందనలను శుక్రవారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి శాలువాలు కప్పి మెమొంటోలను అందించి, ఘనంగా సన్మా నించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇదేవిదమైన చదువును కొనసాగిసూనత భవిష్యత్తులో కూడా ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ జన్మనిచ్చిన తల్లిదండ్రులకు , విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న, లతీఫ్‌పాషా పాల్గొన్నారు.



## సైనిక విద్యార్థుల పర్వతారోహణం

*బీబీనగర్, మే 12 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలంలోని సాంఘిక సంక్షేమ సైనిక మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు మలావత్ పూర్ణ నేతృత్వంలో ఈ నెల 9వ తేదీన ఎవరెస్ట్ బేస్ క్యాంప్ పైన జాతీయ పతాకాన్ని కళాశాల పతాకాన్ని ఎగురవేశారు. పర్వతారోహణం చేసిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభినందనలు తెలిపినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా॥ఆర్.పాండు రంగశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్సీఓ రజిని, డైరెక్టర్ రాజీ చౌహాన్, ఓఎస్‌డిపిఎస్ ఆర్.శర్మ, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ పావని తదితరులున్నారు.

## సంపూర్ణ ఆరోగ్యం కోసం చిరు ధాన్యాలు దోహదం

*చౌటుప్పల్, మే 12 ప్రభాతవార్త*



చిరు ధాన్యాలను తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా జీవించడం సాధ్యమౌతుందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన న్యాచురల్ ప్రొడక్ట్స్ షాపు శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆహార పదార్థాలకు క్రిమి కీటకాలు, రసాయనాలను వాడటం సాహజంగా మారిన తరుణంలో సేంద్రీయ ఎరువుల ద్వారా పండించిన పంటలు విక్రయించేందుకు షాపులను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో షాపు నిర్వాహకులు కొన్నూరు రాంబాబు, శోభ, ప్రసన్న, పోటు రవి, వెన్‌రెడ్డి రమేష్, చంద్రశేఖర్ తదితరులున్నారు.

## రొద్ద అంజయ్య ఆశయ సాధన కోసం పాటుపడాలి : చేరుపల్లి

*చౌటుప్పల్, మే 12 ప్రభాతవార్త*



రొద్ద అంజయ్య ఉద్యమ స్పూర్తితో ప్రజా సంఘాల నాయకులు పనిచేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు అన్నారు. శుక్రవారం పంతంగి గ్రామంలో, స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో రొద్ద అంజయ్య ప్రథమ వర్థంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంతంగిలోని ఆయన స్తూపానికి, రంగారెడ్డి స్మారక భవన్‌లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఆయన ప్రజా సంఘాలను ఏకం చేస్తూ సిపిఎం పార్టీ అభ్యున్నతికి, ప్రజల సమస్యలపై చేపట్టిన ఉద్యమాలను ప్రస్తుతించారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, కొండమడుగు నర్సింహా, గంగదేవి సైదులు, బందారు నర్సింహ, ఎండి.పాషా, బత్తుల శ్రీశైలం, బూర్గు కృష్ణారెడ్డి, వెంకటేశం, దోనూరి నర్సిరెడ్డి, కందాల రవీందర్‌రెడ్డి, అంతటి అశోక్, రాగీరు కిష్టయ్య, చీర్క సంజీవరెడ్డి, రత్నం శ్రీకాంత్, మదార్, మధు, రొద్ద యాదయ్య, భగత్‌సింగ్, బోయ బాలనర్సింహా, మధు, కడగంచి రాజు, ఆనగంటి వెంకటేశం, నేరడి మహేష్, పల్లె మధుకృష్ణ, రొద్ద రాములమ్మ, సోని, స్వరాజ్యం, జ్యోతి తదితరులున్నారు.

## సేవానాయక్ కళ్యాణ కానుక అందించిన రామవత్ సేవ నాయక్

కొండమల్లేపల్లి, మే 12 ప్రభాతవార్త



ప్రపంచ మహిళా దినోత్సం సందర్భంగా గుర్రపుతండా గ్రామ పంచాయితీ పరిధిలో అమ్మాయి కళ్యాణం చేసిన అమ్మాయి జన్మించిన వారికి తనవంతుగా రూ.1016 అందిస్తానని రామవత్ సేవా నాయక్ మార్చి 8వ తేదీన ప్రటించిన విధంగా శుక్రవారం నాడు గు ర్రపుతండా పంచాయితీ పరిధిలో జరిగిన రామవత్ బాలు నాయక్-సేలిల కుమార్తె జ్యోతకి రూ.1016 నగదును సేవానాయక్ అందజేశారు. ఈకార్యక్రమంలో రామవత్ రాజు నాయక్, దేవేందర్, కుమార్, రాజులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సమర్ధవంతంగా సేవలందించాలి

కొండమల్లేపల్లి, మే 12 ప్రభాతవార్త



శుక్రవారం దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలో గుర్రంపోడు, గుడిపల్లి, మల్లేపల్లి పోలీస్ స్టేషన్లలో పలు రికార్డులను జిల్లా ఎస్పి అపూర్వరావు తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీస్‌శాఖ గౌరవం మరింత పెంచేలా పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ ఫైల్స్ అమలు విధానం, సిసి కెమెరాల పనితీరు పరిశీలించి సొసైటీ ఫర్ పబ్లిక్ సేఫ్టీలో భాగంగా మరిన్ని సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేయడం కొరకు కృషి చేయాలని కోరారు. జిల్లా ప్రజలు శాంతి భద్రతల విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా పోలీస్ స్టేషన్‌గాని, జిల్లా ఎస్పి కార్యాలయంలో గాని సందర్శించవచ్చని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు 24/7 ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. అనంతరం పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరిస్తూ కేసలు సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్‌శాఖ చేపట్టిన 16 ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్టంగా అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకంఉటూ ప్రజలకు మెరు9గైన సేవలు అందించాలని అన్నారు. రోడ్డు భద్రతా ప్రమాదాల నివారణైన ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్ధవంతమైన సేవలు అందజేస్తూ సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. ఎస్పి వెంట దేవరకొండ డిఎస్పి నాగేశ్వరరావు, మల్లేపల్లి సిఐ శ్రీనివాష్, గుర్రంపోడు ఎస్ఐ శివకుమార్, గుడిపల్లి ఎస్ఐ రంజిత్‌రెడ్డి, మల్లేపల్లి ఎస్ఐ వీరబాబు, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులున్నారు.

## దొంగ అచూకీ పోలీసుల గాలింపు

మిర్యాలగూడ క్రై, మే 12 ప్రభాతవార్త

ద్విచక్రవాహనంలో దాచిఉంచిన నగదు దొంగిలించిన నిందితుని కోస మిర్యాలగూడ పోలీసులు ముమ్మరగా గాలింపు చేపడుతున్నారు. వివరాలు పరిశీలిస్తే.. ఈనెల 3న పట్టణంలోని పోస్టాఫీస్ వద్ద మిర్యాలగూడ మండలంహాట్యాతండాకు చెందిన లావుడ్యా శంకర్ అనే రైతు తన వడ్లబిల్లు సొమ్ము రూ.1లక్షా 50వేల నగదును బైక్ కవర్లో ఉంచి టైర్ ఫంచర్ చేయిస్తున్న క్రమంలో గుర్తు తెలియని వ్యక్తి డబ్బుల కవర్ దొంగిలించాడు. సిసి కెమెరాలు పరిశీలించిన పోలీసులు దొంగ అచూకీ కోసం గాలిస్తున్నారు. నిందితుని అచూకీ తెలిపిన వారికి తగు పారితోషం అందజేస్తామని శుక్రవారం ప్రకటించారు. అనుమానితులు కనిపిస్తే సెల్: 9966307361, 8712670149కు సమాచారం ఇవ్వాలన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

### నాగార్జునసాగర్ ఎంఎల్ఏ నోముల భగత్

### పూసలపాడులో మన ఊరు-మన ఎంఎల్ఏ కార్యక్రమం





మాడ్గులపల్లి, మే 12 ప్రభాతవార్త

రైటప్: (మాడ్గులపల్లి 2,3,4,5,6)

దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో 24గంటల విద్యుత్, మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికి మంచినీరు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని నాగార్జున సాగర్ ఎంఎల్ఏ నోముల భగత్ కుమార్ అన్నారు. శుక్రవారం మాడ్గులపల్లి మండలం పూసలపాడు గ్రామంలో నిర్వహించిన మన ఊరు- మన ఎంఎల్ఏ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామం మొత్తం కలియతిరుగుతూ ప్రజల సమస్యలను ముఖ్య మంత్రి కెసిఆర్ సర్కార్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. వికలాంగురాలు పుష్పమ్మతో ముచ్చటించి ఆసరా పెన్షన్ వస్తుందా అడిగి తెలుసుకున్నారు. నర్సుదేను పురస్కరించుకొని గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రంలో పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బందిని శాలు వాతో సత్కరించి శుభా కాంఓలు తెలిఆపారు. ఈసంద ర్భంగా ఎంఎల్ భగత్ కుమార్ మాట్లాడుతూ పూసల పాడు నుంచి లక్ష్మీపురం వరకు తారు రోడ్డు నిర్మాణం కోసం రూ.కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. పూసలపాడు నుంచి మాడ్గుపల్లి, పూసలపాడు నుంచి కుక్కడం వెళ్లే రహదారుల నిర్మాణానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో అసంపూర్తిగా ఉన్నటువంటి విధుల్లో సిసిరోడ్ల నిర్మాణం కోసం రూ.10లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడమే కెసిఆర్ ప్రభుత్వ ధ్యేయమని పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో ట్రైకార్ ఛైర్మన్ ఇస్లావత్ రామచందర్ నాయక్, నిడమనూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మాజీ ఛైర్మన్ కామర్ల జానయ్య, త్రిపురారం, మాడ్గులపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బహునూతల నరేందర్, పాలుట్ల బాబయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ ఖాసీం గా ్యరా సాయిలు రాంబాబు, నాగరాజు, వెంకటయ్య, రఘునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతా

### నూతన ఉపసర్పంచి చింతల రష్మి

కట్టంగూర్, మే 12 ప్రభాతవార్త



తాను నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతానని నూతనంగా ఎన్నికైన చింతల రష్మీ వెల్లడించారు. ఈమేరకు పలువురు వార్డు సభ్యులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాను కాంగ్రెస్‌పార్టీ తరపున గెల్చినప్పటికీ నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేస్తున్న అభివృద్ధి పనులను ఆకర్షితురాలై బిఆర్ఎస్‌లో తన భర్తతో కలిసి చేరేందుకు నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కట్టంగూర్ అభివృద్ధి కొరకు రూ.80లక్షల వ్యయంతో సిసి రోడ్లు వేయించారన్నారు. తనను ఎవరూ కూడా కిడ్నాప్ చేయలేదని, తన భర్త ఆచూకీ ఉదయం నుంచి తెలియడం లేదన్నారు. తన భర్తతో కొంతమంది కాంగ్రెస్‌పార్టీ నాయకులు కావాలనే ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై తప్పుడు ఆరోపణలు చేయిస్తున్నారన్నారు. రాజకీయ ఉనికి కోసం తప్పుడు ప్రచారాలు మానుకోవాలని కాంగ్రెస్‌పార్టీ నాయకులకు తెలియజేస్తున్నాని వెల్లడించారు. ఈ సందర్భంగా తనను ఉపసర్పంచిగా ఎన్నుకున్న వార్డుసభ్యులకు, జడ్పీటిసి తరాల బలరామ్‌కు, పిఎసిఎస్ ఛైర్మన్ నూక సైదులుకు, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పోగుల నర్సింహకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో వార్డుసభ్యులు ఐతగోని సునీత సైదులు, అంతటి నాగమణి నగేష్, అంతటి శ్రీనివాస్, రెడ్డిపల్లి మనోహర్, మునుగోటి ఉత్తరయ్య, పొడిచేటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కట్టంగూర్ ఉపసర్పంచిగా చింతల రష్మి

కట్టంగూర్, మే 12 ప్రభాతవార్త



కట్టంగూర్ మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచిగా మండలకేంద్ర ఆవాసప్రాంతమైన మిరసాహెబ్‌గూడెంనకు చెందిన 14వ వార్డు సభ్యురాలు చింతల రష్మి కొండల్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ ఎన్నికకు సంబంధించి ఎన్నికల రిటర్నింగ్ అధికారి స్టేజ్ 2, ఎంపిడిఓ పోరెండ్ల సునీత అందించిన వివరాల ప్రకారం శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన ఉపసర్పంచి ఉపఎన్నికల్లో 14 మంది వార్డు సభ్యులు సర్పంచి పాల్గొనగా ఉప సర్పంచిగా చింతల రష్మిని మాజీ ఉపసర్పంచి అంతటి శ్రీను ప్రతిపాదించగా ఒకటవ సభ్యురాలు ఐతగోని సునీత బలపరిచినట్లు తెలిపారు. పోటీగా ఎవరూ లేకపోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. కట్టంగూర్ ఎస్ఐ దాచేపల్లి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఉప సర్పచి ఎన్నిక కొరకు భారీ బందోబస్తును ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమంలో ఎంపీఓ మహ్మద్ ఆథర్‌ఫర్వేజ్, సూపరింటెండెంట్ చలపతి, సర్పంచి చెనగోని సతీష్, వార్డుసభ్యులు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## కేసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలతో సబ్బండ వర్గాల్లో సంతోషం

### ఎంఎల్ఏ నోముల భగత్‌కుమార్

మాడ్గులపల్లి, మే 12 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రవేశపెట్టిన పథకాలతో సబ్బండ వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని నాగార్జున సాగర్ ఎంఎల్ఏ నోముల భగత్ కుమార్ అన్నారు. శుక్రవారం మాడ్గులపల్లి అవంగాపురంలో మన ఊరు, మన ఎంఎల్ఏ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి గ్రామస్తులతో గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం అందించే పథకాలు ప్రతి ఒక్కరికీ అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ట్రైకార్ ఛైర్మన్ రామచంద్రానాయక్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మాజీ ఛైర్మన్ కామర్ల జానయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బహునూతల నరేందర్, పాలుట్ల బాబయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆరు ప్రభుత్వ శాఖలతో శిక్షణ శిబిరం

నకిరేకల్, మే12, (ప్రభాతవార్త):



ప్రజలు ఆరోగ్య భద్రతకై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలో భాగంగా అకస్మాత్తుగా గుండెపోటుకు గురైనవారిని ఆసుపత్రికి తీసుకెళ్లేలోపు తక్షణమే ఏవిధమైన ప్రాథమిక చికిత్స అందించాలన్నా విషయంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నేడు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని శాఖల అధికారులకు శిక్షణ శిబిరం ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు నిర్వహించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ ప్రజా ఆరోగ్య విషయంలో ముఖ్యమంత్రి కేసిఆర్ ఆలోచనలు అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ ఆంజాలు, సిడిపిఓ అంజుం, యంపిఓ నాగలక్ష్మి, డాక్టర్ యోగిశ్వి, హెచ్ఈఓ రవి, టిహెచ్ఎల్ సుకన్య, హెచ్ఏ ఇన్నాసమ్మ, మరియు ఆరు ప్రభుత్వశాఖలకి సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలు పరిశీలించి రైతులను ఆదుకోవాలి

నకిరేకల్, మే12, (ప్రభాతవార్త):

నకిరేకల్, కేతేపల్లి, కట్టంగూర్, నార్కట్‌పల్లి, చిట్యాల, రామన్నపేట



మండలాల రైతుల యాసంగి పంటను అమ్ముకోవడానికి వచ్చి దాదాపు 2నెలలు అవుతున్నా కొనుగోలు ఇంకా పూర్తి కాకపోవటం నిజంగా ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట కొనుగోళ్ళు జరగక అకాల వర్షాలతో అరిగోస పడుతున్న రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు చోద్యం చూడటం దారునమని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ అన్నారు.. ప్రతి ధాన్యపు గింజ కొనుగోలు చేస్తామని చెప్పిన ప్రభుత్వ మాటలు మాటలకే పరిమితం అయ్యాయని క్షేత్రస్థాయిలో రైతులకు చుక్కలు కనబడుతున్నాయి. తేమ ఉన్నదనే నెపంతో బస్తాకు 2 నుండి 5కిలోల కోతలు చేయడం దుర్మార్గమైన చర్యన్నారు. క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలు పరిశీలించి రైతులను ఆదుకోవాల్సిన స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఎండి యూసుఫ్, వంటెపాక సతీష్, చెనగోని రాజశేఖర్‌గౌడ్, పందిరి సతీష్, వంటెపాక నక్షత్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం దిగుమతులు వేగవంతం చేయాలిః అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

హాలియా, (ప్రభాతవార్త). మే 12:



మిల్లర్లు ధాన్యం దిగుమతులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు సూచించారు. శుక్రవారం హాలియా పట్టణంలోని బాలాజీ రైస్‌మిల్‌లో ధాన్యం దిగుమతులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 4,02,317 మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల వద్ద నుంచి కొనుగోలు చేశామని మిగిలిన ధాన్యం త్వరితంగా కొనుగోలు చేయడానికి మిల్లర్లు సహకరించి లారీలను వెంటనే దిగుమతి చేసుకోవాలన్నారు. అదే విధంగా పీఏసీఎస్, ఐకేపీ సిబ్బంది వెంటనే కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి ట్యాబ్ ఎంట్రి పూర్తి చేసి బిల్ దాఖలు చేసినట్లైతే రైతుల ఖాతాల్లోకి వెంటనే నగదు జమ అవుతుందన్నారు. అంతకు ముందు తిరుమలగిరి(సాగర్), నిడమనూరులోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.

# సియంఎస్ కప్ మెంబర్ క్రీడల నిర్వాహణ సమావేశం

కేతేపల్లి, మే 12, (ప్రభాతవార్త):

కేతేపల్లి మండలంలో సియం కప్ 2023 టోర్నీ క్రీడల నిర్వాహణ కొరకు గురువారం రోజున స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సియం కప్ క్రీడల చైర్మన్ పెరుమాళ్ళ శేఖర్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, క్రీడల మెంబర్ బొప్పని స్వర్ణలత సురేష్ జెడ్పిటిసి క్రీడల కన్వీనర్ అండ్ మెంబర్ కె. రమేష్, దీన్ దయాల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల క్రీడల మెంబర్ యస్. మధుసూదన్‌రెడ్డి తహశీల్దార్, మండల క్రీడల మెంబర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, క్రీడల మెంబర్ అందాలు పిఈటి పి.అశోక్ బి.రవి పిఈటి, సరిత పిఈటి, గణేష్ పిఈటి సిఎం కప్ 2023 మెంబర్ క్రీడల నిర్వాహణ గురించి సమావేశం కావడం జరిగింది. మే 16,17 తేదీలలో మండల స్థాయి సియం క్రీడలు జెడ్పిహెచ్ఎస్ కేతేపల్లి గ్రౌండ్‌లో ఉదయం 6 గంటల నుండి నిర్వహించడం జరుగుతుంది. 1. అథ్లెటిక్స్ : పురుషులు మరియు మహిళలు వయస్సు 15 సంవత్సరాల నుండి 36 సంవత్సరాలు గలవారై ఉండాలి. 2. వాలిబాల్: పురుషులు మరియు మహిళలు వయస్సు 15 సంవత్సరాల నుండి 36 సంవత్సరాలు గలవారై ఉండాలి. 3. కబడ్డీ :పురుషులు మరియు మహిళలు వయస్సు 15 సంవత్సరాల నుండి 36 సంవత్సరాలు గలవారై ఉండాలి. 4. కో కో : పురుషులు మరియు మహిళలు వయస్సు 15 సంవత్సరాల నుండి 36 సంవత్సరాలు గలవారై ఉండాలి. పైన తెలిపిన క్రీడాంశాలకు సంబంధించిన వారు మండలంలోని అన్ని గ్రామాల క్రీడాకారులు మరియు యూత్ ఆర్గనైజేషన్ వారు పాల్గొని విజయవంతం చేయగలరు. గమనిక: తేది: 15.5.2023లోపు తమ జట్టు పేరు ఈ క్రింది వద్ద నమోదు చేసుకోగలరు. యం. వెంకట్‌రెడ్డి సెల్: 9989535824, ఆందాలు పి.ఈటి భీమారం సెల్: 7207317100, పి.అశోక్ పిఈటి కొప్పోలు సెల్: 9701327518, సరితి పిఈటి చెర్కుపల్లి సెల్: 6305860259, గణేష్‌పిఈటి కాసనగోడు సెల్: 97034148748 గార్లను సంప్రదించగలరు.

## సీతారామచంద్రస్వామి అలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు

ధాన్యం దిగుమతులు వేగవంతం చేయాలిః

హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేట గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం పుష్కర(12)వ వార్షిక బ్రహ్మోత్సవ, శ్రీ సీతాదేవి విగ్రహ పుణ ప్రతిష్ట ఉత్సావాలలో భాగంగా శుక్రవారం ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాన అర్చకులు గోవర్ధన రాఘవాచార్యులు పర్యవేక్షణలో అలయంలో విశ్వక్షేణ అరాధాన, పుణ్యవాహచనం, కంకణాధారణ, అంకురారోహణ, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ట పంచగవ్య అదివాన మూలమంత్ర హోమం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు యడవల్లి నరేందర్‌రెడ్డి, 1,2వ వార్డు కౌన్సిలర్లు నల్లబోతు వెంకటయ్య, యడవల్లి అనుపమరెడ్డి, విశ్రాంత పీఈవో కినరీ యుగేందర్‌రెడ్డి, పీఏసీఎస్ కొత్తపల్లి డైరెక్టర్ వెంకటయ్య, నాదెండ్ల వెంకటేశ్వర్లు, నల్లబోతు కొండలు, అనుముల సాయి, పేరూరి గోవిందు, యజ్ఞచార్యులు, శ్రీరంగం ఫణికుమార్, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.



# విఓఏల సమస్యలు పరిష్కరించాలని సిఎంకు పోస్ట్‌లు

తిప్పర్తి, మే 12, (ప్రభాతవార్త):

ఐకెపి విఓఏల సమస్యలను పరిష్కరించాలని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం రూ. 26వేలు నిర్ణయించాలని విఓఏల జిల్లా నాయకురాలు మంత్రాల మంగమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తిప్పర్తి మండల కేంద్రంలోని మండల సమాఖ్య ఆఫీసు ముందు విఓఏ 26వ రోజు సమ్మెలో భాగంగా విఓఏల సమ్మెలో భాగంగా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తిప్పర్తిలో విఓఏలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డు దారి వారి సమస్యలు పరిష్కరించాలని లెటర్లు రాయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ కార్మికుల దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఐకెపి విఓఏల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా నిరవదిక సమ్మె చేస్తున్న సమ్మెకు పూర్తిగా మద్దతు తెలియజేయటం జరిగింది. వెంటనే విఓఏల సమస్యలను పరిష్కరించాలని ఆరోగ్యభీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ



గుర్తింపు కార్డులు ఇవ్వాలని విఓఏలను సీసీలుగా ప్రమోషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి యూనియన్లతో చర్చలు జరిపి వారి డిమాండ్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో విఓఏ మండల అధ్యక్షకార్యదర్శులు ఎలుక కోటిరెడ్డి, లెంకల వసంత సైదయ్య, రుమాన సువర్ణ, రమణ, స్రవంతి, అశ్విని, రేణుక, వసుమతి, అన్నపూర్ణ, లక్ష్మి, నాగమ్మ, జయమ్మ, సైదులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యోగులు కేసిఆర్ చేతిలో వేధింపులకు గురవుతున్నారు

తిప్పర్తి, మే 12, (ప్రభాతవార్త):

తమను రెగ్యులరైజ్ చేయాలని సమ్మె చేస్తున్న గ్రామపంచాయితీ కార్యదర్శులను బెదింపులకు గురి చేయడం సబంధిత మంత్రికి, ముఖ్యమంత్రికి తగదన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష పుట్టిందే నీళ్ళు, నిధులు, నియామకాలలో ఆంధ్ర పాలకులు వివక్షత చూపడం వల్లనేనన్నారు. వేల మంది విద్యార్థి, నిరుద్యోగ అమరవీరుల త్యాగల ఫలితంగా సాధించిన తెలంగాణలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల వ్యవహార శైలితో నిరుద్యోగులు, ఉద్యోగులు వేధింపులకు గురి అవుతున్నారు. పెనం మీద నుండి పొయ్యిల పడ్డట్టు అయ్యింది ఉద్యోగుల పరిస్థితి. కొత్తగా ఉద్యోగాలు కల్పించటం దేవుడెరుగు తెలంగాణ ఉద్యోగులు కేసిఆర్ చేతిలో వేదింపులకు గురి అవుతున్నారు. టిఎస్ఆర్‌టిసి సంస్థను ప్రైవేటీకరణ చేయాలని ప్రయత్నించి 50వేల మంది ఉద్యోగుల జీవితాలను ఫలంగా పెట్టాలని చూసాడు. ఆర్టీసి కార్మికుల ఉద్యోగుల రాజీలేని పోరాట ఫలితంగా వెనుకడుగు వేసిండు. ఉప ఎన్నికల సమయంలో వారికి ఇచ్చిన హామీ ప్రకారం విధులలోకి తీసుకోలేదు. వీఆర్ఓ పోస్టులను రద్దు చేసిండు. విఓఏ వ్యవస్థను రద్దు తర్వాత గ్రామపంచాయితీ కార్యదర్శుల మీద వివరీతమైన పని భారం పండింది. ఉద్యోగ అర్హత పరీక్షలో ఉద్యోగాలు సాధించిన కార్యదర్శులను, మూడు సంవత్సరాల అనంతరం రెగ్యులరైజ్ చేసే విధానంలో నియామకాలు చేశారు. అనంతరము ఒక సంవత్సరము పాటు పొడిగించి ఇప్పటి వరకు రెగ్యులరైజ్ చేయడం లేదు. తెలంగాణ మోడల్‌ను దేశం అంతట విస్తరిస్తాను అంటున్న కేసిఆర్ రాష్ట్రంలో సక్రమంగా పాలిస్తే చాలు దొర ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర పాలకుల హయాంలో ఉద్యమాలు చేయవలసి వచ్చింది. సాధించుకున్న తెలంగాణలో స్వయం పాలకుల హయాంలో కూడా ఉద్యమాలు తప్పడం లేదన్నారు. హక్కులను సాధించుకోవడానికి ఉద్యమాలు చేయడం తెలంగాణ ప్రజలకు కొత్తకాదు. రెండవ దఫా గెలిచిన అనంతరం కేసిఆర్ అధికారం మదంతో నియంతాల వ్యవహరిస్తున్నారు. పోరాటాల గడ్డ తెలంగాణ ప్రజల పట్ల ఇదే విధంగా ప్రవరిస్తే చైతన్యవంతమైన తెలంగాణ ప్రజలు నీకు సరైన సమయంలో సరియైన విధంగా బుద్ధి చెబుతారని గుర్తుంచుకో చిన్న ప్రాణులు అయిన ఉద్యోగుల పట్ల కర్కశంగా వ్యవహరించకుండా వారి న్యాయమైన కోరికలు తీర్చవలసిందిగా కాంగ్రెస్ పార్టీ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాము.



# మా భూమి హద్దుల్లోనే మేమున్నాం

తిరుమలగిరి 12 (ప్రభాతవార్త)

తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలో పోలీస్‌స్టేషన్‌కు ఎదురుగా రైతుల వద్ద కొనుగోలు చేసిన భూమి హద్దుల్లోనే తాము పనులు చేయించుకుంటున్నామని ఆరాధ్య ఫౌండేషన్ ఫౌండర్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ చెప్పారు. శుక్రవారం తిరుమలగిరిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తాను తిరుమలగిరికి చెందిన కందుకూరి వెంకటయ్య, నాగన్న, గిరికుమార్, ఆమనగంటి, కందుకూరి లక్ష్మయ్యల సర్వే నెంబర్ 486, 489, 186, 189 సర్వే నెంబర్ల నుండి మూడెకరాల 15 గుంటల వ్యవసాయ భూమిని కొనుగోలు చేశామని చెప్పారు. ఆ భూమిని వ్యవసాయం కోసం చదును చేసుకుంటున్నానని తెలిపారు. కొంతమంది కావాలని తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని అవి ఏ మాత్రం నిజం కాదని చెప్పారు. చెరువులో ఉన్న మట్టిని తహసీల్దార్ కార్యాలయం, ఇరిగేషన్ అధికారులతో అనుమతి తీసుకోని తమ భూమిలో మట్టి పోసుకున్నానని తెలిపారు. నేనంటే గిట్టని వారు నాపై అసత్య ఆరోపణలు చేస్తూ ఆ భూమిలో చెరువు శిఖం ఉందని అసత్య ప్రచారం చేస్తున్నారని చెరువు శిఖం భూమి ఉన్నట్లయితే దానిని వదులుకోవడానికి సిద్ధమని తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గంలో కాకుండా యాదాద్రి భువనగిరి, జనగాం, నల్గొండ, హైదరాబాద్ జిల్లాల్లో ఆరాధ్య ఫౌండేషన్ ద్వారా సేవా



కార్యక్రమాలు చేస్తున్నామని తాము చేసే సేవా కార్యక్రమాలు చూసి ఓర్వలేకనే తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. తనకు ఏ పార్టీతో సంబంధం లేదని ఫౌండేషన్ ద్వారానే సేవా కార్యక్రమాలు చేసుకుంటూ పోతానని తెలిపారు. ఈ సమావేశంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు కుమారస్వామి, డాక్టర్ నరసింహాగౌడ్, విజయేందర్, ఆచారి, పోతరాజు సురేష్, వెంకన్న, బద్రిగౌడ్, మహేష్, జయపాల్ నాయక్, ప్రసాద్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## మారోజు వీరన్న వర్ధంతి సభను విజయవంతం చేయాలి

తుంగతుర్తి 12 (ప్రభాతవార్త)



ఈ నెల 16న జరిగే కులవర్గ జమిలి పోరాటాల సిద్ధాంతకర్త ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు వ్యవస్థాపకులు కామ్రేడ్ మారోజు వీరన్న వర్ధంతి సభను విజయవంతం చేయాలని మారోజు వీరన్న అధ్యయన వేదిక కన్వీనర్ పత్తెపురం విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కరివిరాల కొత్తగూడెంలో మారోజు వీరన్న స్తూపం వద్ద ఈ నెల 16న జరిగే వర్ధంతి బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. వీరన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ నెల 16న ఉదయం 10 గంటలకు గ్రంథాలయ శంకుస్థాపన కార్యక్రమంతో పాటు బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వీరన్న అభిమానులు, కవులు, మేధావులు, కళాకారులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మట్టపల్లి శ్రీశైలం, తిరుపతి, వెంకన్న, ఐరుగు కృష్ణ, మహేష్, శ్రీకాంత్, సింహాద్రి, భిక్షం, నాగరాజు, కృష్ణ, చిరంజీవి, నరేష్, లెనిన్, మల్లయ్య, వీరచారి, రాము, దశరథ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రదర్శనకు ఫణిగిరి బౌద్ధ శిల్పాలు ఎంపిక

## అడ్డుకున్న గ్రామస్తులు

నాగారం 12 (ప్రభాతవార్త)

నాగారం మండల పరిధిలోని ప్రసిద్ధ బౌద్ధ క్షేత్రం శిల్ప సంపద అమెరికా న్యూయార్క్‌లో జరిగే అంతర్జాతీయ స్థాయి ప్రదర్శనకు ఎంపికైనట్లు ఆర్కియాలజి ఏడి బుజ్జి తెలిపారు. జూలై 17 నుండి డిసెంబర్ 22-2023 అమెరికాలో జరిగే ప్రదర్శనకు భారతదేశం నుండి 80 బౌద్ధ శిల్పాలను ఎంపిక చేసినట్లు భారత ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు నేలకొండపల్లివ కరీంనగర్, దూళికట్ట, ఫణిగిరి గ్రామంలోని కోద సంపాదన తరలిస్తున్నట్లు ఈ ప్రదర్శన ద్వారా ఫణిగిరి ఖ్యాతి అంతర్జాతీయ స్థాయిలో తెలిసిపోతుందని ఆమె అన్నారు. శుక్రవారం ఆర్కియాలజీ బృందం ఆధ్వర్యంలో ఎంపికైన మూడు విగ్రహాలను తరలిస్తుండగా గ్రామస్తులు



అడ్డుకున్నారు. ప్రదర్శన అనంతరం విగ్రహాలు తిరిగి తీసుకొస్తామని లిఖితపూర్వకంగా రాసి ఇచ్చిన గ్రామస్తులు వినకపోవడంతో ఆర్కియాలజీ బృందం ఖాళీగా వెళ్లిపోయింది. ఆమె వెంట ఆర్కియాలజీ ఈడి నాగరాజు, ఢిల్లీ మ్యూజియం క్యూరేటర్ ఉజ్వల్ రానా, బౌద్ధ క్షేత్ర సిబ్బంది వీరయ్య, కార్తీక్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలి

నూతనకల్ 12 (ప్రభాతవార్త)



ఈ నెల 15వ తేది నుండి 17వ తేది వరకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించు చీఫ్ మినిస్టర్ కప్ 2023 క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ క్రీడాకారులకు క్రీడా ఔత్సాహికులకు (15-36) సంవత్సరాల వారు పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడలలో పురుషులకు, స్త్రీలకు వేరువేరుగా క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులకు ప్రశంస పత్రం, మెమోంటోతో పాటు జిల్లాస్థాయి మరియు రాష్ట్ర స్థాయిలో జరుగు క్రీడాంశాలకు పంపనున్నట్లు తెలిపారు. ఔత్సాహికులైన క్రీడాకారులు పురుషులు, స్త్రీలు వేర్వేరుగా మీ యొక్క టీం మరియు వ్యక్తిగత వివరాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వద్ద ఈ నెల 14 లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. సెల్: 9441463903 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి కందాల దామోదర్‌రెడ్డి, తహసీల్దార్ జమీరుద్దీన్, ఎంఈఓ రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వీరబ్రహ్మేంద్ర స్వామి గోవిందమ్మ కళ్యాణ మహోత్సవం

నాగారం 12 (ప్రభాతవార్త)

నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణం చేపట్టి 28 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 28వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా గోవిందమ్మ-వీరబ్రహ్మేంద్ర స్వాముల వార్ల కళ్యాణ మహోత్సవాన్ని ఆచార్యులు అరవింద్, బ్రహ్మచారి కళ్యాణాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రజలు పాడి పంటలతో, పశు సంపదతో అష్టైశ్వరాలు ఆయురారోగ్యాలతో పది కాలాల పాటు ఉండాలని వేడుకున్నారు. అనంతరం స్వామి వారిని ట్రాక్టర్‌పై గ్రామ పుర వీధులలో



ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయ కమిటీ సభ్యులు, బుర్ర కథ బృందం సభ్యులు పాల్గొన్నారు.

## సిపిఆర్ ద్వారా ప్రాణ రక్షణ

కేతేపల్లి మే12, (ప్రభాతవార్త) :



కేతేపల్లి మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు రైతు వేదిక కేతేపల్లి నందు సిపిఆర్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమమునందు వైద్యాధికారి డాక్టర్ అర్చన, తహశీల్దార్ మధుసూదన్‌రెడ్డి మండల అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్ ఆరోగ్య పర్యవేక్షకులు జగదీశ్వర్‌రెడ్డి వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు పాల్గొనటం జరిగింది.

## పేదల పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిధి

నార్కట్‌పల్లి,మే 12 (ప్రభాతవార్త)



ఖరీదైన మంచి వైద్యాన్ని పేద మధ్య తరగతి ప్రజలు కూడా పొందడానికి ముఖ్యమంత్రి సహాయనిధి పెన్నిధిగా ఉపయోగపడుతుందని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం నార్కట్‌పల్లి గ్రామానికి చెందిన పసునూరి శ్రీనివాస్ కుమారుడు పసునూరి పృధ్వి కుమార్తె కు హృదయం సంబంధించి చికిత్స చేయించి ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా లక్ష రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. చెక్కును మంజూరు చేయించినందుకు గాను ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, ఎమ్మెల్యే లింగయ్య మరియు పట్టణ శాఖ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తిలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పట్టణ యువజన శాఖ అధ్యక్షుడు నడింపల్లి మహేశ్, కోఆపషన్ సభ్యులు వాజిద్ అలీ , వార్డు సభ్యులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల అభివృద్ధికి సహకరించాలి

నార్కట్‌పల్లి,మే 12 (ప్రభాతవార్త)



జిల్లాలో గ్రంథాలయాల నిర్వహణలో ఏర్పడే సమస్యల పరిష్కారానికి సహకరించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రేగట్టె మల్లికార్జున్ రెడ్డి కోరారు. శుక్రవారం హైద్రాబాదులో నూతన సంచాలకుల కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు ఆయాచితం శ్రీధర్, గ్రంథాలయ రాష్ట్ర సంచాలకులు శ్రీనివాసాచారలకు శుభాకంక్షలు తెలిపి వినతిపత్రాన్ని అందజేశారు. గ్రంథాలయ పనుల వసూలు, ఉద్యోగ నియామకాలు మరియు గ్రంథాయాల అభివృద్ధి కొరకు సహకరించాలని వారిని కోరారు.

## పిట్టల ముత్తమ్మకు నివాళులు

అర్వపల్లి 12 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షుడు పిట్టల వినోద్ తల్లి ముత్తమ్మ మృతి చెందింది. ఎంపిపి మన్నె రేణుక లక్ష్మినర్సయ్య యాదవ్ ముత్తమ్మ భౌతిక కాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాగర్ల బుచ్చయ్య, రైతు కో ఆర్డినేటర్ గుండా ఈశ్వర్, మండల నాయకులు శ్రీను, గ్రామశాఖ అధ్యక్షుడు ఎల్లంరాజు యాదవ్ తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన డిసిఓ శ్రీధర్

అర్వపల్లి 12 ప్రభాతవార్త



జాజిరెడ్డిగూడెంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిసిఓ శ్రీధర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని ఎండబెట్టి శుభ్రం చేసి తేమ శాతం లేకుండా చూసుకోని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సినీయర్ ఇన్స్ ఫెక్టర్ బడేసాబ్, సిఈఓ రామస్వామి, మాక్స్ కేంద్రం నిర్వాహకులు లోడంగి నాగరాజు, ఆజాద్, శ్రీనివాస్, నాగరాజు, యాదయ్య, మార్కెట్ డైరెక్టర్ వెంకన్న, నాగరాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నర్సులకు సన్మానం

తిరుమలగిరి 12 ప్రభాతవార్త



లయన్స్ క్లబ్ సభ్యులు బుక్క లక్ష్మణ్ సరస్వతి పెళ్లిరోజు సందర్భంగా ప్రపంచ నర్సుల దినోత్సవం పురస్కరించుకోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వివిధ ఆసుపత్రులలో పనిచేస్తున్న నర్సులను శుక్రవారం సన్మానించారు. వారు చేస్తున్న సేవలను అభినందిస్తూ శాలువాతో సత్కరించి మెమోంటోలను దాత బుక్క లక్ష్మణ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జలగం రామచంద్రన్‌గౌడ్, కార్యదర్శి అయిత శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌కుమార్, లయన్స్ క్లబ్ సభ్యులు సుందర్, గణేష్, సోమేష్, పద్మారెడ్డి, డా.నాగానంద్, లక్ష్మణ్, డా.సురేష్, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# బాలికల అభివృద్ధికి లింగ వివక్షత ఆటంకం

నూతనకల్ 12 ప్రభాతవార్త



పిండ దశ నుంచి మరణం వరకు స్త్రీలు అసమానతలు ఎదుర్కోంటున్నారని లింగ వివక్షను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరిలో మార్పు రావాల్సిన అవసరముందని ఎంవి ఫౌండేషన్ మండల బాధ్యులు చిప్పలపల్లి రవి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలో ఎంవి ఫౌండేషన్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిషోర బాలికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు బాలురతో సమానంగా బాలికలకు ఉన్నత విద్య అవకాశాలను కల్పించాలని బాల్య వివాహంతో బాలికల బతుకులను అంధకారంలోకి వెళ్తుందని అన్నారు. బాలికలు హింసలను ధైర్యంగా ఎదిరించాలని కోరారు. లింగ వివక్షత బాలికల అభివృద్ధిని ఆటంకంగా మారిందని తెలిపారు. అనంతరం అంగనివాడీ టీచర్ సైరెడ్డి రమణ మాట్లాడుతూ బాల్య వివాహాలతో బాలికలు శారీరక లైంగిక వేధింపులకు గురవుతారని అనారోగ్య సమస్యలు తలెత్తడం ఉన్నత చదువులకు ఆటంకం ఏర్పడుతుందని తెలిపారు. బాల్య వివాహాలను గుర్తించిన వెంటనే చైల్డ్ లైన్‌కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిశోర బాలికల ప్రతినిధులు, రమ్య, స్పందన, సాయి, గౌతమి, అక్షర, నవ్య, దీపిక, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

## హరితహారంలో నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాలి

తుంగతుర్తి 12 ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో నాటిన మొక్కను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒకరిపై ఉందని సూర్యాపేట జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ మేడేపల్లి వేణు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండల పరిధిలోని మంచియా తండా గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా కంటి వెలుగు, హరితహారం, సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణ వివిధ శాఖలపై ప్రజలకు తమ ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పల్లెల రాములు, పాక ఉపేందర్, లక్ష్మయ్య, నాగరాజు, మంజుల, శిరీషతో పాటు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 10వ తరగతి ఫలితాలలో 3 జీపీఏలు సాధించిన ప్రెసిడెన్సీ విద్యార్థుల ప్రభంజనం

భువనగిరి ప్రభాతవార్త:




ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో భువనగిరి కేంద్రానికి చెందిన ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్ విద్యార్థులు మరోసారి విజయకేతనాన్ని ఎగురవేశారు. జి.ఉమామహేశ్వరి 10, బచ్చు అఫైర్ 10, సరాబు అభిరామ్ 10 జీపీఏలు సాధించగా రేవు అఖిల్ 9.8, డి.రాగి సిద్ధిని 9.8, పి.వైష్ణవి 9.8, ఏ.విగ్నేష్ 9.8, జోత్స్న 9.7, ఎస్.కీర్తన 9.5, కే.వైష్ణవి 9.3, ఎస్.సంజన 9.3, పి.చందన 9.3, ఎం.ప్రణతి 9.3, పి.చరణ్ 9.2, డి.సాయి వర్ధన్ 9.0, అక్షయ 9.0 జీపీఏలను సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తీగల జయలక్ష్మి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ మైపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## ఉపాధి హామీపై సమావేశం

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



మండలంలోని ఉపాధి హామీ షీల్డ్ అసిస్టెంట్‌లు కార్యాలయ సిబ్బందికి ఉపాధి హామీ పనులు, ఉన్నతి కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏటీడీ శ్యామల మాట్లాడుతూ .. ఉపాధి హామీ పనులను సమర్ధవంతంగా నిర్వహించాలని ఉన్నతి కార్యక్రమంపై అవగాహన కల్పించాలని కోరారు. సమావేశంలో జేడీఎం రాజు, ఎంపీడీవో బీ.యాదగిరి, ఏపీవో జీ.రమేష్, ఏపీఎం పకీరయ్య, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## సాధన స్కూల్ విద్యార్థులను అభినందించిన కలెక్టర్

భువనగిరి ప్రభాతవార్త:



ఉన్నత శిఖరాలే లక్ష్యంగా విద్యార్థులు చదవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జిట్టా ధనాపరెడ్డి విద్యార్థులతో కలెక్టర్‌ను కలిసారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పాఠశాలల యాజమాన్యాలు నాణ్యమైన విద్యను అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది మరిన్ని విజయాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. పది పాయింట్లు సాధించిన విద్యార్థిని గోస్కొండ కీర్తనను శాలువాతో సన్మానించి, విద్యార్థులందరికీ మెమోంటోళ్లను అందించి అభినందించారు. ప్రిన్సిపాల్ జిట్టా సంగీత, వైస్ ప్రిన్సిపాల్ రవి, అకాడమిక్ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, సైన్స్ టీచర్ సిహెచ్.భవాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాచకొండ సిపి డిఎస్ చౌహాన్‌ను ఆశీర్వదించిన యాదాద్రి దేవస్థాన వేద పండితులు

భువనగిరి ప్రభాతవార్త:



రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్ చౌహాన్‌ను యాదాద్రి దేవస్థాన వేద పండితులు కాళ్లూరి వెంకట చార్యులు నేరేడుమెట్లోని కమీషనర్ కార్యాలయంలో ఆశీర్వదించి స్వామి వారి ప్రసాదాలను అందజేశారు. యాదాద్రి దేవస్థాన పరిరక్షణకు అవసరమైన అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకుంటామని సిపి తెలిపారు.

# ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల ఆత్మహత్యయత్నాలకు అధికార పార్టీదే బాధ్యత

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) బాధితుల ఆత్మహత్యయత్నాలకు అధికార పార్టీదే బాధ్యత అని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. అంతర్గాం మండలం ముర్మూర్ గ్రామానికి చెందిన చెరుకు తోట శ్రీనివాస్ అనే ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుడు గత సంవత్సరం క్రితం ఆర్ఎఫ్‌సిఎల్ లో ఉద్యోగాల నియామకాల పేరుతో రామగుండం ఎమ్మెల్యే ప్రోద్బలంతో ఒక్కొ వ్యక్తి దగ్గర ఎమినిది లక్షల రూపాయలు చొప్పన తీసుకొని పర్మినెంట్ ఉద్యోగాలు ఇప్పిస్తాని నమ్మబలికి 800 మంది అమాయక నిర ఉద్యోగ యువల దగ్గర అన్యాయంగా డబ్బులు వసూలు చేసి ఉద్యోగాల నుంచి తొలగిస్తే అప్పు తీసుకొచ్చిన డబ్బులు కట్టలేక అయిన వారికి మోహం చూపించలేక మోసం చేసిన వారిని ఎదురించలేక బాధితులు ఆత్మహత్యలకు యత్నిస్తున్నారని అన్నారు. ఇప్పటి వరకు పది మంది వరకు ఆత్మహత్యలకు యత్నించారని, ఇంకా ఎంత మందిని పొట్టన పెట్టుకుంటారని, వీరందరి చావు కళ్లారా చూసే దాకా బాధితులకు న్యాయం చేయరా అని అన్నారు. నవ నిర్మాణ సభలో ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు అండగా ఉంటా అన్నావు, కడుపులో పెట్టుకొని చూసుకుంటా అన్నావు కదా, కడుపులో పెట్టుకొని చూసుకోవడం అంటే కనపడకుండా ప్రాణాలు తీయడమేనా అని ప్రశ్నించారు. ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు తిరిగి వెంటనే డబ్బులు ఇవ్వాలని, లేకపోతే పోరాటం చేస్తామని, ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు బాధితుల పక్షాన పోరాడుతూనే ఉంటానని హెచ్చరించారు.

# జిల్లా గ్రంథాలయ కేంద్రంను సందర్శించిన బిఎస్‌పి నియోజక వర్గ ఇన్‌ఛార్జి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా గ్రంథాలయంను బహుజన సమాజ్ పార్టీ పెద్దపల్లి నియోజక వర్గ ఇన్‌ఛార్జి దాసరి ఉష శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ యువత భవిష్యత్ మొత్తం యువతరం మీద ఆధారపడుందని, అలాంటి యువకులకు సౌకర్యాలు కల్పించడం లేదని, పెద్దపల్లి జిల్లా గ్రంథాలయంలో కనీస సౌకర్యాలు లేక యువతీ, యువకులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మరీ ముఖ్యంగా కేవలం ఒకటే టాయిలెట్ మాత్రమే ఉందని, పురుషులకు అసలు టాయిలెట్స్ లేవని, కిటికీలకు తలుపులు లేక దోమలతో ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే ద ఓమ తెరను ఏర్పాటు చేయాలని, ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున వారికి కనీసం ఫ్యాన్ సౌకర్యం కూడా లేవని, ఇలాంటి ఇబ్బందితో యువకులు ఏ విధంగా విద్యపై దృష్టి పెడతరాని, బిఎస్‌పి తమవంతు సహాయంగా యువతీ యువకుల కోసం కూలర్లు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నియోజక వర్గ ఉపాధ్యక్షులు నార్ల గోపాల్ యాదవ్, నియోజక వర్గ కోశాధికారి ఎండి. రియాజ్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు రామిళ్ల శారద, బివిఎఫ్ టీం రాజ్‌కుమార్, కరట్ల రజనీకాంత్, గుడికందుల సాయి తదితరులున్నారు.

# కల్వర్టు నిర్మాణానికి మోక్షమెప్పుడో...

ముస్తాబాద్, ప్రభాతవార్త :

చిప్పలపల్లి గ్రామం నుండి గోపాల్‌పల్లెకు వెళ్ళే ప్రధాన రహదారిలో గల మానేరు కెనాల్‌పై గల కల్వర్టు ప్రమాదకరంగా మారింది. ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి డబుల్ రోడ్డు వేసి ఏళ్ళు గడుస్తున్నా కెనాల్‌పై కల్వర్టు మాత్రం మోక్షం కలగడం లేదు. వాహనదారులు డబుల్ రోడ్డుపై ప్రయాణిస్తూ మూలమలుపు దాటగానే ఆకస్మికంగా సింగిల్ రోడ్డుతో కూడిన కల్వర్టు



ఉండడం కల్వర్టుకు ఇరువైపుల ప్రహారీ ఎత్తుగా లేకపోవడం సరైన సూచికల బోర్డులు కడూ లేకపోవటంతో ప్రయాణికులు ప్రమాదాల బారినపడుతున్నారు. ఎల్లారెడ్డిపేట్, గంభీరావుపేట, తంగళపల్లి మూడు మండలాలకు లింక్ రోడ్డు కావడంతో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు నడుస్తుంటాయి. ఇకముందు ప్రయాణికులు ప్రమాదాల బారిన పడకముందే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి డబుల్ రోడ్డుకు తగ్గట్లుగా నూతన కల్వర్టు నిర్మాణం చేపట్టాలని ఆ ప్రాంత ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

# ప్రభుత్వం వైఫల్యం వల్లనే బాల్‌రెడ్డి మృతి

**- కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత కేకే మహేందర్‌రెడ్డి**

తంగళపల్లి, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం వల్లనే బాల్‌రెడ్డి మృతిచెందాడని కేకే మహేందర్‌రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బాల్‌రెడ్డి కుటుంబ సభ్యులను సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత కేకే మహేందర్‌రెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా కేకే మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. నేరెళ్ళ ఘటన నుండి ఇంకా గుణపాఠం నేర్చుకోకపోవడం సిగ్గుచేటన్నారు. అధికారులకు కూడా ఇసుక వ్యవహారంలో ప్రమేయం ఉందనే సందేహం కలుగుతుందని ఆరోపించారు. నగరం నడిబొడ్డున ఇసుక డంప్‌లను అధికారులకు చూపించిన కూడా వాటిపై చర్యలు తీసుకోకపోవడం హేయయమైన చర్య అని అన్నారు. ప్రభుత్వంపైన ఉన్న అనుమానాన్ని నివృత్తి చేసుకునే అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇసుక వాహనం ఢీకొని చనిపోయిన బాల్‌రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మృతుని కుటుంబానికి 25 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికార యంత్రాంగంపై పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

వేములవాడ, ప్రభాతవార్త :

అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని వేములవాడ ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నర్సులు అందరికీ మెడికల్ సూపరిండెంట్ శుభాకాంక్షలు తెలిపారు. నర్సుల దినోత్సవం ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టినరోజు సందర్భంగా ఆమె చేసిన సేవలను గుర్తు చేసుకొని అందరూ ఆమె అంత గొప్ప స్థాయిలో ఉండాలని ఆశించారు. ఆసుపత్రిలో పనిచేసే నర్సులు వారు అందించే వైద్య సేవలను గుర్తించి చిరు సత్కారం అందజేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇంకా మంచి సేవలను అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరిండెంట్ మహేష్‌రావు, డాక్టర్‌లు దీప్తి, అనిల్ కుమార్, సంతోష్‌చారి, వెంకట భరణి, రత్నమాల, ప్రణతిరెడ్డి, ప్రీతి, ఆఫీస్ సూపరిండెంట్ నాగరాజు, హెడ్‌నర్సు స్టెల్లా, స్టాఫ్ నర్సు భాగ్య, అరుణ్ సాయి, దివ్య, బాలకిషన్, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# బియ్యం వితరణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలోని 36వార్డు సుందరయ్యనగర్ సిక్ వాడ్‌కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన రంజిత్ సింగ్ పిల్లి కౌర్ కూమారుడు యువరాజ్ సింగ్ వివాహానికి 50 కిలోల బియ్యం వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేశ్, కొక్కుల నర్సయ్య, మల్లేశం, అంబాదాస్, నుపూరి ప్రకాష్, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంబించిన బెటాలియం కమాండెంట్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా అర్బన్ పరిధిలోని సర్దాపూర్ 17 బెటాలియంలో చలివేంద్రం కమాండెంట్ సుబ్రమణ్యం శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ ఎండకాలం దృష్ట ప్రజల దహార్తిని తీర్చేందుకు చలి వేంద్రం ఉపయెగపడుతుందని అన్నారు. విద్యార్థులు, బాటసారులకు ఎంతో ఉపయెగపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు బలిగొన్న ఇసుక వాహనం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనం యువరైతు ప్రాణాలను బలిగొంది. రైస్ మిల్లు నుండి ద్విచక్ర వాహనంపై తిరిగి తంగళపల్లి మండలం సారంపల్లి గ్రామ శివరులో అక్రమంగా తరలిస్తున్న పిక్ అప్ వాహనం డీకోట్టడంతో అక్కడికక్కడే ప్రాణాలను కొల్పయాడు. స్థానికుల వివరాల ప్రకారం తంగళపల్లి మండలం దేశాయిపల్లి గ్రామనికి చెందిన రైతు గట్టు బాల్ రెడ్డి ధాన్నాన్ని రైస్ మిల్లుకు తరలించి తేమ శాతం ఎక్కువగా వచ్చిందని చెప్పడంతో బాల్‌రెడ్డి మిల్లుకు వెళ్లి తిరిగి వస్తుండగా గురువారం రాత్రి సారంపల్లి శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనం డీ కొట్టడంతో తలపై నుండి వెళ్లడడంతో బాల్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతిని భార్య ఉమా, ఇద్దరు అమ్మయిలు రుత్వీక, సాత్విక ఉన్నారు.

**- అగ్రహించిన మృతిని బందువులు గ్రామస్తులు**

**- అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోక**



రోడ్డ ప్రమాదంలో మృతి చెందిన బాల్ రెడ్డి కుటుంబ బంధువులు అంబెద్కర్ చౌరస్తాలో అందోళన నిర్వహించారు. పోలీస్ జోక్యం చేసుకొని అదపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# డిజిటలైజేషన్‌పై సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో కాంట్రాక్టు కార్మికుల డిజిటలైజేషన్‌పై శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. డిపార్ట్‌మెంట్‌ల వారిగా కాంట్రాక్టు కార్మికుల వివరాలు, వారి సంక్షేమ వివరాలు, పిఎంఈ, మెడికల్ తదితర వివరాలను కంప్యూటర్‌లో పొందుపరిచే విధానాన్ని డివైజిఎం ఐటి ఎస్‌డిజి కార్పొరేటర్ పి. హరి శంకర్ రావు పర్సనల్ అధికారులకు, సంక్షేమాధికారులకు, డిపార్ట్‌మెంట్‌ల అధికారులకు వివరించారు. ఒక్కసారి కాంట్రాక్టు కార్మికుని వివరాలు డిజిటలైజేషన్ చేసినట్లయితే అన్ని వివరాలను ఎప్పుడైనా తెలుసుకునే వీలు కలుగుతుందని వారు తెలిపారు. సమావేశంలో పర్సనల్ మెనేజర్ ఎస్. అనిల్ కుమార్, జెఇ సివిల్ రాధాక్రిష్ణ, సంక్షేమాధికారులు ఓంకారి బాబు, సురేందర్ తదితరులున్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి: ఎమ్మెల్సీ యం.సి. కోటిరెడ్డి

*నాగార్జునసాగర్, మే 12, ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరధిలో 6వ వార్డు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో యం.సి కోటిరెడ్డి యూత్ ఆధ్వర్యంలో ప్రారంభించిన నందికొండ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యం.సి. కోటిరెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు, నేతలతో కలిసి క్రీడలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తదనంతరం క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలంటే క్రీడా మైదానం నుంచే ప్రారంభం అవుతుందని క్రీడలతో మానసిక ఉల్లాసం శారీరక దారుఢ్యం కలుగుతుందని అన్నారు. క్రీడల ద్వారా స్నేహ సంబంధాలు కలుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి (సాగర్) మండల యంపిపి భగవాన్ నాయక్, పెద్దవూర యంపిపి చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, నందికొండ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ ఆదాసు నాగరాణి విక్రమ్, ఈర్ల రామకృష్ణ, రమవత్ మాంగ్త నాయక్, రమావత్‌మోహన్ నాయక్, తిరుమలగిరి సర్పంచ్ శ్రవణ్ కుమార్‌రెడ్డి, ఏల్లపురం తండా సర్పంచ్ భిక్షనాయక్, పెద్దవూర మండల బిఆర్ఎస్



యువ నాయకులు వినయ్‌రెడ్డి, తిరుమలగిరి మండల నాయకులు పగడాల సైదులు యాదవ్, నందికొండ మున్సిపాలిటీ నాయకులు రాజశేఖర్, అంజి బాబు, టోర్నమెంట్ నిర్వాహకులు శివ,చారి, శ్రీను, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతానికి ఆవు మృతి

యాదగిరిగుట్ట మండలం మల్లపురం గ్రామానికి చెందిన బత్తెపు క్రిష్ణయ్య అనే రైతుకు చెందిన రూ.1.3లక్షల విలువ గల ఆవు విద్యుత్ ఘాతానికి గురై మృత్యువాత పడిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే .. మల్లాపూర్‌లోని గుట్టల మీద గల ఎక్స్‌ఫ్లోజివ్ కంపెనీకి వెళ్ళే విద్యుత్ తీగల లైన్ తెగి రైతు భూమిలో గట్టి మేస్తున్న ఆవుపై పడడంతో విద్యుత్ ఘాతానికి గురై పాడి ఆవు మృతిచెందింది. నిత్యం 20 లీటర్‌ల పాలు ఇచ్చేదని, ఆవునే తనకు జీవనాధారమని రైతు కృష్ణయ్య కన్నీటిమున్నీరుగా విలపించారు. విద్యుత్ తీగల దగ్గర చెట్టు ఉండడం, గతంలో చెట్టు తొలగించాలని అధికారులకు చెప్పిన పట్టించుకోకపోవడం మూల్యంగా రాపిడికి గురై విద్యుత్ తీగలు షార్ట్ సర్క్యూట్ ఏర్పడి తీగ తెగినట్లుగా స్థాణిక రైతులు భావిస్తున్నారు. తను నిరుపేద రైతునని ఆధారం కోల్పోయిన తనకు ప్రభుత్వం నష్టపరిహారం కల్పించాలని బతేపు క్రిష్ణయ్య



వేడుకున్నారు. పలువురు నాయకులు ఘటనా స్థలాన్ని పరిశీలించి రైతును పరామర్శించారు. పరిహారం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో మండలంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామం నుండి కుమ్మరిగూడెంకు మధ్యలో గల పెద్ద చెరువు దగ్గర గల బండ్ల బాటకు ప్రక్కన 100 గజాల లోపల ఉన్న తాటి చెట్టు కింద ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడి ఉంది. అతని వయస్సు సుమారు 50 నుండి 55 వరకు ఉంటుందని అంచనా వేస్తున్నట్లు తెలియజేశారు. మరణించిన వ్యక్తి ఛామనఛాయ రంగు కలిగి, సగం తెలుపు, నలుపు రంగు గల తలవెంట్రుకలను కలిగి, క్రీమ్ కలర్ షర్ట్, దానికి బ్రౌన్ కలర్ చెక్స్ ఉండి బ్లూ పాయింట్ ధరించి ఉన్నాడని వివరించారు. తెలిసిన వారు ఎవరైనా ఉంటే పోలీసులను సంప్రదించాలని సూచించారు. కాగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## సీఎం కప్ 2023 క్రీడల నిర్వహణ కొరకు క్రీడా మైదానం పరిశీలన

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో గల మోడల్ స్కూల్‌లో క్రీడా మైదానంలో ఏర్పాట్లు చేయుటకు స్థలమును ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్ శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మానే ఉమాదేవి, నాయకులు రమావత్ మహేందర్ నాయక్, పీఈటీ కేశనాగులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీటీసీ జన్మదిన వేడుకలు

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండల కేంద్రంలో శుక్రవారం వాసాలమర్రి ఎంపీటీసీ పలగుల నవీన్‌కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీల రవీందర్‌నాయక్, బొమ్మలరామారం పిఏసిఎస్ చైర్మన్ గుదే బాల నరసింహ, కో ఆప్షనన సభ్యుడు రహమత్ షరీఫ్, బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి తలారి శ్రీనివాస్, భాస్కర్ నాయక్, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్, జెల్ల వెంకటేష్, మాడోత్తు శ్రీనివాస్, అన్నారం రాజు, సురేష్, రాజు, సతీష్ పాల్గొన్నారు.

## ప్రతి ఇంటి వెలుగు ..కంటి వెలుగు

*నార్కట్‌పల్లి,మే 12 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రజలలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఉండే వారికి కంటికి సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్నా వాటిని నివారించి సరైన వైద్యం అందించి ప్రతి ఇంటిలో వెలుగు నింపడమే లక్ష్యంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలో వెలుగుచూసిన బృహత్తర పథకం అని నార్కట్‌పల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు ససూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని తిరుమలగిరి గ్రామంలో కంటివెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ముందుచూపుతో చూపుకు సంబంధించిన వైద్యం అందరికీ అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని , అనుభవజ్ఞులైన వైద్యుల సలహాలను, వారు అందించే వైద్యాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్ని బాధ్యత వైద్య సిబ్బందితో పాటు ప్రజా ప్రతినిధులది కూడా అని ఆయన అన్నారు.అన్ని వైద్యం గ్రామాల్లో అందుబాటులో ఉంటే విధంగా త్వరలో పల్లె దవాఖానాలు కూడా ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారుకార్యక్రమంలో సర్పంచ్ బోడ ఎల్లమ్మ శ్రీను, ఉపసర్పంచ్ చెన్నబోయిన నగేశ్, వంటల రమేశ్, వైద్య అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఓబీసీ మోర్చా విశ్వకర్మ సెల్ కన్వీనర్‌గా గిరిధరాచారి, కో కన్వీనర్‌గా రాజుచారి

*భువనగిరి ప్రభాతవార్త:*





భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా విశ్వకర్మ సెల్ భువనగిరి నియోజకవర్గం కన్వీనర్‌గా తంగళ్ళపల్లి గిరిధరాచారి, కో కన్వీనర్‌గా నామోజు రాజు చారిలను నియమిస్తూ రాష్ట్ర విశ్వకర్మ సెల్ కన్వీనర్ పూసల బ్రహ్మాచారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గిరిధరాచారి, రాజు చారిలు మాట్లాడతూ.. తమ మీద ఎంతో నమ్మకంతో కన్వీనర్, కో కన్వీనర్ పదవులను ఇచ్చిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, జాతీయ బీసీ కమిషన్ తల్లోజు ఆచారి, విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కవులే జగన్నాధం, విశ్వకర్మ ఐక్య సంఘ జిల్లా అధ్యక్షులు దేవరకొండ నరసింహచారిలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. శక్తి వంచన లేకుండా కృషి చేసి బీజేపీ మోర్చా విశ్వకర్మ సెల్‌ను బలోపేతం చేస్తామని అన్నారు.

## దొమ్మాట వెంకటేశం కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

*భువనగిరి ప్రభాతవార్త:*

బ్రతుకుదెరువు కోసం సౌదీ అరేబియాకు వెళ్ళి గుండెపోటుతో మృతి చెందిన దొమ్మాటి శివ కుటుంబ సభ్యులను మళ్లీ పైళ్ల శేఖర్‌రెడ్డి పరామర్శించి ఓదార్చారు. పట్టణానికి చెందిన యువకుడు సౌదరీబియాలో చనిపోయాడని విషయం తెలిసిన ఎమ్మెల్యే స్థానిక అర్బన్ కాలనీలో వారి ఇంటికి వెళ్లి మృతుని తండ్రి దొమ్మాటి వెంకటేష్‌తో మాట్లాడి జరిగిన సంఘటన వివరాలు తెలుసుకుని తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఆయన వెంట పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు ఏవి కిరణ్‌కుమార్, పార్టీ నాయకులు ఉన్నారు.



# ఆయిల్‌ఫాం అధిక శాతం సాగుకై ప్రత్యేక ప్రణాళికలు

మోత్కూరు, ప్రభాతవార్త :

మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అధ్యక్షతన ఆయిల్‌ఫెడ్ యాదాద్రి భువనగిరి జిల్లా క్షేత్రస్థాయిలో సిబ్బంది, మైక్రో ఇరిగేషన్ జిల్లా అధికారులతో జిల్లా వ్యాప్తంగా ఆయిల్‌ఫాం సాగుపైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ .. ఎండాకాలం పోయి వర్షాకాలం మొదలు కాగానే 15 జూన్ 2023 రోజున యాదాద్రిభువనగిరి జిల్లా వ్యాప్తంగా ఒకే రోజు 2500 ఎకరాల్లో ఆయిల్ మొక్కలను నాటే విధంగా ప్రణాళికలు రూపొందించారని, ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా ఆయిల్‌ఫాం సాగు కోసం డ్రిప్ వేసి సిద్ధంగా ఉన్నట్లువంటి రైతులు వివరాలు తెలుసుకుని వాటితో పటు డీడీలు కట్టిన రైతుల వివరాలు తెలుసుకుని వారికి వెంటనే డ్రిప్ పంపిణీ చేయాలని, అలాగే జిల్లా వ్యాప్తంగా రైతులను ఆయిల్‌ఫాం సాగువైపు మల్లించేందుకు ఆయా మండలాల్లో, గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మండల క్షేత్ర స్థాయి సిబ్బందికి వారి వారి కోటాలను కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ జిల్లా అధికారి ప్రవీణ్, ఫీల్డ్ ఆఫీసర్‌లు హరీష్, జోష్న, ఫీల్డ్ అసిస్టెంట్ హరీష్, రజినికుమార్, కమలాకర్, మమత, మౌనిక, నర్సరీ ఇంచార్జ్ పురుషోత్తం, మైక్రో ఇరిగేషన్ జిల్లా అధికారులు నర్సింహా, సురేష్, చాంద్‌పాషా, పాల్గొన్నారు.



# రేపు శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు

రాజాపేట ప్రభాతవార్త:

కోరిన కోరికలు తీర్చే శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఈనెల 14వ తేదీ ఆదివారం విశేషమైన రోజు శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా విశేష పూజలు నిర్వహింపబడతాయని నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం వారు వివరాలు తెలుపుతూ ఉదయం నుండి మధ్యాహ్నం వరకు విశేష కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమవుతాయని గణపతి పూజ, పుణ్యాహవాచనం, అష్టోత్తర శత కలశ స్థాపన, పంచామృత అభిషేకము, హనుమాన్ చాలిసా పారాయణములు, సింధూర లేపనము, అలంకరణ, వడమాల సమర్పణ, మహానివేదన, మంగళ హరతి, మంత్ర పుష్పం, నగర సంకీర్తన, పల్లకి సేవ, మహ దాశీర్వచనము, తీర్ధ ప్రసాద వితరణ, మహా అన్న ప్రసాదములు జరుగు తాయ న్నారు. దాతల సహకారంతో కార్యక్రమాలు నిర్వ హించబ డుతున్నట్లు, అన్నదానం కార్యక్రమం సిద్దిపేటకు చెందిన గట్టు సదానందం పద్మావతి కుటుంబ సభ్యులు చేపడుతున్నట్లు తెలిపారు. ఆలయ అర్చక స్వాములు శ్రీ చలివేదుల వెంకట రామకృష్ణప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ఉదయం 7 గంటల నుండి ప్రారంభమయ్యే ఈ విశేష పూజా కార్యక్రమాలకు భక్తులు సకాలంలో అధిక సంఖ్యలో హాజరుకావాలని, వీలైనంతవరకు సాంప్రదాయ దుస్తులు ధరించాలని కోరారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆలయాన్ని పూలమాలతో పచ్చని తోరణాలతో అందంగా అలంకరించారు.



# వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరణ

రాజాపేట ప్రభాతవార్త:

రఘునాధపురం గ్రామంలో వేంచేసియున్న కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో శుక్రవారం శ్రీ స్వామివారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీ స్వామివారి నవమ వార్షిక బ్రహ్మోత్స వాల ఆహ్వాన కరపత్రమును ఆలయ వైస్ చైర్మన్, ఉత్స వ కమిటీ అధ్యక్షులు రాచకొండ స్వామి, కమిటీ సభ్యుల, భక్తుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ వైస్ చైర్మన్ ఉత్స వ కమిటీ అధ్యక్షులు రాచకొండ స్వామి మాట్లాడుతూ.. ఈనెల 26వ తేదీన శుక్రవారం ధ్వజారోహణంతో ప్రారంభమై 27వ తేదీన శనివారం శ్రీ స్వామివారి తిరు కళ్యాణ మహోత్స వం అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, 28వ తేదీన ఆదివారం చక్రస్థానంతో బ్రహ్మోత్స వాలు ముగుస్తాయని తెలిపారు. నవమ వార్షిక బ్రహ్మోత్స వాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, బ్రహ్మోత్స వాలకు శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్స వంకు అందరూ ఆహ్వానితులే అని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు భోగా లక్ష్మీనారాయణ, బొద్దుల వెంకటేశం, రాచకొండ ఉదయ్, సామల భాస్కర్, కటకం శ్రీనివాస్, సంతోష్, చెన్న బాలసిద్ధులు, చెన్న నర్సింగరావు, బల్ల గణేష్, పోట్టబత్తిని మల్లికార్జున్, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించిన అదనపు కలెక్టర్

రాజాపేట ప్రభాతవార్త:



మండలంలో శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి మన ఊరు మన బడి పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. రఘునాథ్‌పూర్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల పుట్టగూడెంలలో మన ఊరు మన బడి కార్యక్రమం కింద చేపట్టుచున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రావన్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్, బుడిగే పెంటయ్య గౌడ్, పుట్టగూడెం సర్పంచ్ మాదోతు దేవి, ఉప సర్పంచ్ భూక్యా మంచ, ఎంఒఎంబి ఎ ఈ సహదేవ్, ఎంపిఓ దినకర్‌లు పాల్గొన్నారు.

# క్రీడా మైదానం పరిశీలన

రాజాపేట ప్రభాతవార్త:



ఈనెల 16, 17వ తేదీలలో నిర్వహించ తలపెట్టిన సీఎం కప్ నిర్వహణ నిమిత్తం శుక్రవారం క్రీడల చైర్పర్సన్, ఎంపీపీ గోపగాని బాలమణి, క్రీడల కన్వీనర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, పీడీ గవ్వల రాములు, ఎంపీఓ దివకర్‌లు క్రీడా మైదానాన్ని పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. సీఎం కప్‌లో ప్రతి గ్రామం నుండి కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో, 100 మీటర్స్, 400 మీటర్స్ అథ్లెటిక్స్‌లో 15 నుండి 36 సంవత్సరాల లోపు యవతీ, యువకులు ప్రతి గ్రామం నుండి పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఎంపీడీఓ మాట్లాడుతూ.. ప్రతి గ్రామం నుండి జట్ల వివరాలు ఈనెల 14న సాయంత్రం వరకు సూపరిండెంట్‌కి తెలియచేయాలని, వయసు ధృవీకరణ కొరకు ఆధార్ కార్డులో 15 సంవత్సరాలు దాటి ఉండాలని తెలిపారు.

# డీలర్ల భర్తీకి ఆదేశాలు

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

మండలంలో గత కొద్ది సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ చౌక ధరల దుకాణాల డీలర్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని మొదుగుంట, సారగండ్లగూడెం, పోతిరెడ్డిపల్లి, రాఘవపురం, రాయిపల్లి, ఆత్మకూరు, పల్లెర్ల, తిమ్మాపురం, లింగరాజుపల్లి, గ్రామాలలోని డీలర్‌పోస్టులను భర్తీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తమ ఆదేశాలలో పేర్కొన్నారు. కేటాయించిన రిజర్వేషన్‌ల ప్రకారం అర్హులైన అభ్యర్ధులు ధరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. జూన్ 9వ తేదీ వరకు ధరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# మృతురాలు మాండ్ర లక్ష్మి కుటుంబానికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల చేయూత

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన మాండ్ర లక్ష్మీ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందడం జరిగింది. కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సహకారంతో స్థానిక సర్పంచ్ జన్నాయికోడే నగేష్ రూ.5వేలు మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, డైరెక్టర్ నోముల వెంకట్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దిగోజు నర్సింహాచారి, వార్డు మెంబర్లు ఉగ్గే మహాలక్ష్మి నరేష్, వేముల లావణ్య, నర్సింగరావు, బీసీ సెల్ మండల అధ్యక్షులు కట్టెకోల హన్మంతు, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు నాగం లక్ష్మారెడ్డి, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కురెళ్ల అనిల్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎలగందుల శ్రీనివాస్, నాయకులు ఎద్దు వెంకన్న, పైళ్ళ గోపాల్‌రెడ్డి, రంగ స్వామి, బొంత అంజయ్య, ఎండి.జహంగీర్, తొండల అనిల్, మాండ్ర లక్ష్మయ్య, మాండ్ర నర్సింగరావు, మామిడి అనిల్, గట్టు శ్రీను, గట్టు చందు, కదిరే మల్లేష్, బద్దుల కృష్ణ, కధిరే లక్ష్మణ్, మహేందర్, సురేందర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ వెనుకూర్పి రామ్మోహన్ శర్మ కోరారు. శుక్రవారం తుర్కపల్లి మండలం దత్తాయి పల్లి గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీటీసీ గిద్దె కరుణాకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమంలో కంటి సమస్యలు ఉన్నవారికి ఉచితంగా అద్దాలు, మందులు ప్రభుత్వం అందజేస్తుందని ఈ అవకావాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిద్ధారెడ్డి, డాక్టర్ వాస్తవరెడ్డి, డాక్టర్ రాహుల్, సిహెచ్ఓ రాజయ్య, పంచాయతీ కార్యదర్శి నరసింహులు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని టేకుల సోమారం గ్రామంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డికి ఘన స్వాగతం పలికి, సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వం మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామనే మాటని పేపర్ ప్రకటనలకే పరిమితం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్, నాయకులు చేగూరి బాలకృష్ణ, నారగోని రాజు, సైదులు, శివ, వినయ్, వనగంటి వెంకటేష్, గణేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో సిఎం రాక

## ప్రారంభోత్సవానికి ఆహ్వానం

నార్కట్‌పల్లి,మే 12 ప్రభాతవార్త



గత 17 సంవత్సరాలుగా నకిరేకల్ మరియు చుట్టుప్రక్కల నియోజకవర్గాల ప్రజలు ఎంతో ఆశగా ఎదురుచూసిన జిల్లాకే తలమానికంగ ఆనిలువనున్న బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రెండు మోటర్ల ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తి కావడంతో రైతుల ఆకాంక్షలు నెరవేరిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు నకిరేకల్ నియోజకవర్గ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య.శుక్రవారం తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ప్రాజెక్టు ప్రారంభ కార్యక్రమాని కి ముఖ్యమంత్రి రావాలని ఆహ్వానించగా జూన్ చివరి వారంలో వస్తానని హామీ ఇచ్చినట్లు చిరుమర్తి తెలిపారు.

# క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకోవాలి

## ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి

కొండమల్లేపల్లి, మే 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలో 15 నుంచి 36ఏళ్ల వయసులోపు యువతీయువకులు ఈనెల 15 నుంచి 17వరకు నిర్వహించే సిఎం కప్ గ్రామీణ క్రీడా పోటీలను జయప్రదం చేయాలని ఎంపిపి దూదిపాల రేఖశ్రీధర్ రెడ్డిలు అధికారులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆయా శా అధికారులతో సిఎం క్రీడా పోటీల నిర్వహణపై ఎంపిడిఓ బాలరాజిరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈసంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణం, జడ్‌పి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించే సిఎం కప్‌లో భాగంగా మూడు రోజుల పాటు



మండల స్థాయిలో అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలు నిర్వ హిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో క్రీడా పోటీలను ఉదయం 8గం.ల నుంచి 11గం.ల వరకు తిరిగి మధ్యా హ్నాం 3గం.ల నుంచి సాయంత్రం 6గం.ల వరకు నిర్వ హిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున క్రీడాకారులకు, వీక్షకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచిం చారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు తమ పేర్లను అథ్లెటిక్స్, ఖోఖో ఆటలకు సంబం ధించిన వారు 8309950798, వాలీబాల్‌కు సంబం ధించిన వారు 9948118825, కబడ్డీ పోటీలకు 9951236595 నెంబర్లకు సంప్ర దించాలని నేరుగా ఎంపిడిఓ, తహశీల్దార్ కార్యాలయంలో కూడా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ మహేందర్ రెడ్డి, ఇంచార్జి ఎంఈఓ మంథ సత్యనారాయణ, పిఈటిలు పిజె నర్సింహారావు, సౌజన్య, హంపి, ఉపాధ్యాయులు కొర్ర లోక్యానాయక్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# స్మశానవాటిక ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి

## .... తహసీల్దార్‌కు గ్రామస్తుల వినతి



త్రిపురారం,12మే,ప్రభాతవార్త:

మండలంలోని కంపసాగర్ గ్రామ పంచాయితీ పరిధిలోగలఅల కోమటి గూడెం గ్రామంలో సర్వే నెంబర్ 275లో ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన స్మశాన వాటికను దుగ్గేపల్లి గ్రామానికి చెందిన పరిక శ్రీను అనే వ్యక్తి ఆక్రమిస్తున్నాడని గ్రామస్తులు శుక్రవారం తహసీల్దార్ కెసి ప్రమీల,ఎంపిడివో ఆర్.అలివేలు మంగమ్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ 50ఏళ్లుగా స్మశానవాటికగా ఉన్న స్థలాన్ని పరిక శ్రీను ఆక్రమించుకుని సాగు చేయ ప్రయత్నిస్తుండగా అడ్డుకున్నట్లు తెలిపారు. అందరికీ అనుకూలమైన ఈ ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన స్మశాన వాటిక ఆక్రమణకు గురి అయితే ఇబ్బందులు పడతామని , అతనిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. వినతి పత్రం ఇచ్చినవారిలో గ్రామస్తులు కృష్ణయ్య, సాలయ్య, అంజయ్య, పద్మ, దుర్గయ్య, నాగరాజు, లక్ష్మమ్మ, శంకర్, మౌనిక, దుర్గ, మంగమ్మ, నరేష్ ,తదితరులు ఉన్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో క్రీడా పోటీలు

## -ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి

మిర్యాలగూడ రూరల్. మే 12 ప్రభాతవార్త'



ఈనెల 15 నుండి 17 వరకు నిర్వహించనున్న చీఫ్ మినిస్టర్ కప్ 2023 క్రీడా పోటీలను మిర్యాలగూడ మండలం అవంతీపురంలో ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పిఇటి, పిడిలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అమె హాజరై మాట్లాడుతూ అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలకు 15 నుండి 36 ఏళ్ల లోపు గల స్త్రీ, పురుషులు పుట్‌బాల్ క్రీడలో అసక్తి ఉన్న క్రీడాకారులు ఈనెల 14వ తేదీ లోపు ఎంపిడిఓ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, సిబ్బంది పోషయ్య, నాగేంద్రచారి, పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

# 10 జిపిఎ సాధించిన విద్యార్థులను అభినందించిన విద్యాశాఖ మంత్రి

నల్లగొండ టౌన్, మే 12 ప్రభాతవార్త




పట్టణంలోని యాట కన్నారెడ్డి కాలనీలో గల న్యూస్ పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎం. భవిత, సిహెచ్. నేహలత, ఎం. అశోక్, ఆర్. చరణ్‌తేజ్, వి. రాహుల్‌లు పదవ తరగతి ఫలితాలలో 10 జిపిఎ సాధించారు. వారిని శుక్రవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. భవిష్యత్‌లో కూడా ఇంకా మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, చదివిన సంస్థకు మంచి పేరు తేవాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గంట్ల అన ంతరెడ్డి మాట్లాడుతూ ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో తమ పాఠశాల విద్యార్థులు ఐదుగురు 10 జిపిఎ సాధించారని, పరీక్షకు హాజరైన 59 మందిలో 34 మంది 9 జిపిఎపైన 18 మంది 8 జిపిఎ పైన, ఇద్దరు 7 జిపిఎ సాధించి నూరు శాతం రిజల్ట్స్ సాధించి జిల్లాలోనే అగ్రగామిగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ ఫలితాల సాధనలో కృషి చేసిన ఉపాధ్యాయులు, సహకరించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు మంత్రి చేతుల మీదుగా మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అలుగుబెల్లి తిరుమల్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సమక్షంలో బిఆర్ఎస్

## పార్టీలో చేరిన పట్టణ రజక సంఘం నాయకులు

జగిత్యాల,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణానికి చెందిన పట్టణ రజక సంఘం అధ్యక్షుడు పెద్దింటి రాజుఈసి మెంబర్లు బోరగల రాజేశం,బోరగల రాజేష్,మరిపెల్లి రాజుగంగారం,గంగాధర్,గంగరాం,శ్రీనివాస్,రవి,లక్ష్మణ్,రాజేష్,రాజేంధర్,ం ాజయ్య,తదితరులను పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్.వెంట మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,టెంపుల్ డైరెక్టర్ మరిపెల్లి నారాయణ,కౌన్సిలర్లు కప్పల శ్రీకాంత్,మేక పద్మావతి, పవన్‌లు పాల్గొన్నారు.



# బావిలో దూకి వృద్ధురాలు ఆత్మహత్య

ధర్మపురి,ప్రభాతవార్త :

అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది బావిలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడింది ఓ వృద్ధురాలు.పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఉన్నాయి.ధర్మపురి మండలం నక్కల పేట గ్రామానికి చెందిన తక్కల నరసవ్వ గత కొంత కాలం నుండి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంది.దాంతో జీవితంపై విరక్తి చెంది వారింటి సమీపాన గల వ్యవసాయ బావిలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడింది.మృతురాలు కుమారుడు కనకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ శంకర్ తెలిపారు.

# పెద్దమ్మ తల్లి బోనాల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



అంతర్గాం ముదిరాజ్ సంఘం వారి పెద్దమ్మ తల్లి బోనాల జాతరకు హాజరై ప్రత్యేక పూజలు చేసి,ముదిరాజ్ సంఘం వారికి,సభ్యులకు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు .;ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, రైతుబంధు సమితి అధ్యక్షులు రవీంధర్‌రెడ్డి,సర్పంచ్ బోనగిరి నారాయణ, ఉపసర్పంచ్ నామ శేఖర్‌రెడ్డి,మాజీ ఎంపిటిసి చిన్నవేణి సురేష్,ముదిరాజ్ కులస్తులు చేన్నవేణి శంకర్,అంజయ్య,బొంతల జలేంధర్,అన్నవేని నరేష్,వీరవెని సాయి,ముదిరజ్ సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి నూతన కమిటీ ఎన్నిక

తొర్రూరు రూరల్, మే12, ప్రభాతవార్త



డివిజన్ కేంద్రంలోని లయన్స్ భవనంలో శుక్రవారం జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా కోట వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా కస్తూరి పూలేందర్, కోశాధికారిగా బైరి లక్ష్మినారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలు సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల వెంకన్న, ప్రధానకార్యదర్శి అలువాల రామకృష్ణ, కోశాదికారి పెండెం రమేష్‌ల సమక్షంలో ఎన్నికల అధికారులుగా డాక్టర్ చందా మల్లయ్య విశ్రాంత తహశీల్దారు చిలుకమారి రాంచంద్రయ్య, విశ్రాంత ఉపాద్యాయులు కూరపాటి వెంకటేశ్వర్ల సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల శంకర్, బుధారపు శ్రీనివాస్, కందగట్ల సోమశేఖర్, ఈశ్వర్, మోహన్, భాస్కర్, శ్రావణ్, సంతోష్, వివిధ గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఛీఫ్ మినిస్టర్స్‌కప్ క్రీడా పోటీలు పకడ్భందీగా ఏర్పాట్లు చేయాలి

### స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా

*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఛీఫ్ మినిస్టర్స్ కప్ 2023 క్రీడా పోటీలు పకడ్భందీగా ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ కుష్బూగుప్తా సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో నిర్వహిచనున్న సిఎం కప్ క్రీడా పోటీలపై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులతో ఉన్న ప్రతిభను వెలికితీసి వారిని మరింత ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సిఎం కప్ 2023ను ఈనెల 15 నుంచి నిర్వహించనున్నట్లు తెలిపారు. అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్ పోటీలను మండల స్థాయిలో మే 15నుండి 17 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో నిర్వహించిన పోటీలకు అధనంగా స్విమ్మింగ్, బ్యాట్మిటెన్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, వెయిట్‌లిఫ్టింగ్, హ్యాండ్‌బాల్, అథ్లెటిక్స్ (లాంగ్‌జంప్, షాట్‌పుట్) పోటీలను మండల స్థాయిలో విజేతలైన టీంలకు జిల్లా స్థాయిలో మే 22 నుండి 24 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో నిర్వహించే పోటీలకు స్థలాలను గుర్తించాలని డిపిఓ జిల్లా పరిషత్ సీఈఓలను ఆదేశించారు. అదే విధంగా ఫ్లెక్సీలను తయారుచేయించి మండలాలకు పంపించాలని డిపిఓ జిల్లా పరిషత్ సిఈఓలను ఆదేశించారు. పోటీలు జరుగు ప్రదేశాలలో మెడికల్‌క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మెడికల్ క్యాంప్‌లో తగిన సిబ్బంది, ఆశా వర్కర్లు, కేటాయించి ఓఆర్ఎస్ ప్యాకెట్లను, గ్లూకోజ్ సరఫరా చేయాలని డిఎంహెచ్‌ఓలను ఆదేశించారు. పోలీస్ శాఖ తరపున పటిష్టమైన బందోబస్తు చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు. ఆయా మండలాలలో ఎంఈఓలు, హెడ్మాస్టర్లు, పిఈటిలు టీచర్లు అందుబాటులో ఉండాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి కెఆర్‌కె ప్రసాద్‌రావు, ఆర్‌డిఓ జయచంద్రరెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిపిఓ విష్ణువర్ధన్‌రెడ్డి, డిఎంఅండ్‌హెచ్ డా. కొండల్‌రావు, డిఆర్‌డిఓ కాళిందిన, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి మక్బూల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుబంధు దేశానికి ఆదర్శం

### నియోజకవర్గంలో 92వేల ఎకరాలకు రైతుబంధు

*వేములపల్లి, మే 12 ప్రభాతవార్త*

తెలంగాణలో రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం దేశానికి తలమానికంగా నిలిచిందని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా మల్లేష్‌గౌడ్ అన్నారు. రైతుబంధు పథకం 5సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా సిఎం కెసిఆర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ శుక్రవారం మండలకేంద్రంలోని శెట్టిపాలెం గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా రైతుబంధు ద్వారా 92వేల ఎకరాలకు లబ్ధిచేకూరుతుందని రైతుల పంట పెట్టుబడి సహాయం కోసం సిఎం కెసిఆర్ రైతబంధు పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్రంలో రైతులు ఏ ఒక్కరూ అప్పులు తీసుకువచ్చి వ్యవసాయం చేయకూడదని సిఎం కెసిఆర్ లక్ష్యమని గత ప్రభుత్వాలలో రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పుడు ఏ ఒక్క రైతుకి వడ్డీ వ్యాపారుల ఆశ్రయించాల్సిన అవసరం లేదని మిర్యాలగూడ నియోజకవర్గ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు అహర్నిషలు నియోజవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని కొనియాడారు. గతంలో ఏ ప్రభుత్వాలు తీసుకురాని విధంగా వేలాదికోట్ల నిధులను తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. మిర్యాలగూడ పట్టణాన్ని సిఎం కెసిఆర్ నాయకత్వంలో రూ500కోట్లతో సుందరీకరణ పనులు చేపట్టారని 30వేల కోట్ల రూపాయలతో దామరచర్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణం చేపట్టారని తెలిపారు. నియోజకవర్గంలో 56కోట్ల రూపాయలతో 12చెక్ డ్యాంల నిర్మాణ పనులను పూర్తిచేసి 100కోట్ల రూపాయలతో 5ఎత్తిపోతల పథకాల ఏర్పాటుకు



నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎంఎల్ఏ భాస్కర్‌రావు ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆధునీకరణతో రూపురేఖలే మారిపోతున్నాయన్నారు. ఈసమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాట్రగడ్డ రాజగోపాల్‌రావు, పిఎసిఎస్ ఛైర్మన్ పెదపంగ సైదులు, నరేష్; పెద్దిరెడ్డి, నక్కా హరీష్, రవి, మల్లారెడ్డి, శ్రీకాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

# పజలకు సమర్ధవంతంగా సేవలందించాలి

*కొండమల్లేపల్లి, మే 12 ప్రభాతవార్త*

శుక్రవారం దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలో గుర్రంపోడు, గుడిపల్లి, మల్లేపల్లి పోలీస్ స్టేషన్లలో పలు రికార్డులను జిల్లా ఎస్పి అపూర్వరావు తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీస్‌శాఖ గౌరవం మరింత పెంచేలా పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ ఫైల్స్ అమలు విధానం, సిసి కెమెరాల పనితీరు పరిశీలించి సొసైటీ ఫర్ పబ్లిక్ సేఫ్టీలో భాగంగా మరిన్ని సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేయడం కొరకు కృషి చేయాలని కోరారు. జిల్లా ప్రజలు శాంతి భద్రతల విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా పోలీస్ స్టేషన్‌గాని, జిల్లా ఎస్పి కార్యాలయంలో గాని సందర్శించవచ్చని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు 24/7 ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. అనంతరం పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరిస్తూ కేసులు సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక



ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్‌శాఖ చేపట్టిన 16 ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్టంగా అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు మెరు9గైన సేవలు అందించాలని అన్నారు. రోడ్డు భద్రతా ప్రమాదాల నివారణైన ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్ధవంతమైన సేవలు అందజేస్తూ సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. ఎస్పి వెంట దేవరకొండ డిఎస్పి నాగేశ్వరరావు, మల్లేపల్లి సిఐ శ్రీనివాష్, గుర్రంపోడు ఎస్ఐ శివకుమార్, గుడిపల్లి ఎస్ఐ రంజిత్‌రెడ్డి, మల్లేపల్లి ఎస్ఐ వీరబాబు, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులున్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం


*మఠంపల్లి మే 12 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసిం హస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శు క్రవారం ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహ ణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచారు ్యలు, లక్ష్మినర్సి ంహామూ ర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వార్త కథనానికి స్పందన... రేషన్ షాపు సీజ్

*నూతనకల్ 12 ప్రభాతవార్త*



మండల పరిధిలోని ఎడవల్లి గ్రామానికి చెందిన రేషన్ షాపుపై ఈ నెల 11వ తేదిన వార్త దినపత్రికలో ప్రజల తిరుగుబాటుతో వెలుగులోకి వచ్చిన రేషన్ డీలర్ బాగోతం అనే కథనంపై అధికారులు స్పందించి శుక్రవారం మండల పరిధిలోని ఎడవల్లి గ్రామంలో రేషన్ షాపుపై విచారణ నిర్వహించి అతను ప్రజల వద్ద నుండి రేషన్ బియ్యం కొనుగోలు చేయడంతో పాటు ఒక్కోక్క కార్డుదారు నుండి ఒక్కో కేజీ బియ్యం కాంటా వేసిన తర్వాత ఒక్కో కేజీ తీసుకోవడం జరుగుతుందని డీలరే స్వయంగా ఒప్పుకోవడంతో అతనిపై 6ఏ కింద కేసు నమోదు చేసి షాపును సీజ్ చేసినట్లు తుంగతుర్తి సివిల్ సప్లై అధికారి విజయ్‌శేఖర్ తెలిపారు. వారి వెంట సివిల్ సప్లై ఆర్ఐ అసన్ మహమ్మద్, గ్రామస్తులు, స్థానిక ఎంపిటిసి నరేష్ తదితరులున్నారు.

# యాదాద్రి ఆలయంలో అమ్మవారికి ఉంజల్ సేవా

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభువులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకీపై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు, డోలు వాయిద్యాలు, మేళతాళాలతో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన అద్దాల మండపంలో శుక్రవారం పురస్కరించుకుని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాంటిసోరి ఉత్తమ విద్యార్ధులకు జర్నలిస్టుల ఫోరం సన్మానం

*రాజాపేట ప్రభాతవార్త:*



మండలంలోని మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఎస్ఎస్సి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించిన పలువురు విద్యార్ధులను శుక్రవారం రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం సన్మానించి అభినందించింది. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో చేనేత శాలువాలత వారిని సత్కరించారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉత్తమ జీపీఏలు సాధించిన చలివేదుల అమృత హాసిని, పెంట శ్రావణి, కుమావత్ ప్రేరణ, ఇమ్మడి సాయి నిఖిల్‌లను జాల గ్రామ సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి, జర్నలిస్టుల ఫోరం గౌరవ అధ్యక్షులు పెంట రమేష్, అధ్యుక్షులు ఉప్పల రమేష్, బృందం సత్కరించారు. వారి తల్లిదండ్రులు అయిన చలివేదుల వెంకట రామకృష్ణప్రసాద్ శర్మ రాజేశ్వరి, పెంట రమేష్ సుజాత, కుమావత్ మనోహర్ నీతు, ఇమ్మడి శ్రీనివాస్ శ్రీదేవిలను జర్నలిస్టుల ఫోరం ప్రత్యేకంగా అభినందించింది. జర్నలిస్టులు ఉపాధ్యక్షులు తిప్పారం కనకయ్య, ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల నర్సింలు, కోశాధికారి కనకుంట్ల శేఖర్, కార్యదర్శి భూపతి శ్రీనివాసులు, చెడదీపు బాలరాజు, ప్రెస్ ఫోటోగ్రాఫర్ బీర్రు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. ఉత్తమ విద్యార్ధులైన పిల్లలను ఉన్నత చదువులకు ప్రోత్సహించాలని, వారి జీవితాన్ని బంగారు మయం చేయాలని పేరెంట్స్‌ను జర్నలిస్టుల ఫోరం కోరింది.